శ్రీ

సోదరి.

ఇది

ఆచంట సూర్యనారాయణ రాజుగారిచే

రచియింపఁబడి

హిందూ సుందరి పత్రికాధిపతులగు

సత్తిరాజు సీతారామయ్యగారిచే

స్వకీయ

దేశోపకారి ముద్రాక్షరశాలయందు ముద్రించి

ప్రచురింపఁబడియె.

ఏలూరు :—కృష్ణాజిల్లా

1911

వెల రు 0-1-0

హిందూసుందరి.

తండ్రి—కుమార్తె.



కు—నాన్నగారూ? అవేమి పుస్తకములు ఆపిల్లలు అల్లాపట్టుకు పోతున్నారు

తండ్రి—అమ్మా? అవిహిందూసుందరి పత్రికలు.

కు—వాటికేమి యివ్వవలెను.

తం—సం॥రమునకు రెండురూపాయిలు యిస్తే, నెలకొకసారి యిటువంటి సంచికలు పంపెదరు.

కు—ఇంతేకద, రెండురూపాయిలు యిచ్చి నాకుపత్రిక తెప్పించిపెట్టలేరా? నాచదువుమీకిష్టములేదా. నిన్నటిమీటింగులో మీరేకాదు స్త్రీలకువిద్యచెప్పించమనిరి.

చందా పద్ధతులు

చందా దారులకు సం॥కి	రెండు రూపాయిలు,
అభిమానులకు సం॥కి	అయిదు రూపాయిలు,
పోషకులకు సం॥కి	పది రూపాయిలు,

(1) అభిమానులుగానుండువారికి, పోషకులుగా నుండువారికి సాలాఖరున ఆసాలు సంపుటము బయిండుకట్టించి ఉచితముగా నీయబడును.

(2) పోషకులుగానుండువారి కదనముగా ఆసాలుసుందరిలో ప్రచురింపబడిన గ్రంథములు రకమునకొకటి యుచితముగా బంపెదము.

(3) చందాసొమ్ము ముందుగ బంపవలెను. బాకీయుండుచందాదారుల చందాసొమ్ము వి. పి. గా వసూలు చేసికొనబడును.

(4) ఏనెలలో చందాదార్లుగా చేరుదురో ఆనెల మొదలుసం॥రం వరకుపత్రికలు బంపబడుచుండును. వెనుకటినెలల సంచికలుకోరిన పంపబడును.

వలయువారు హిందూసుందరి మేనేజరు కంతేరు
కంతేరుపోష్టు కృష్ణాజిల్లా అని వ్రాయవలెను.

శ్రీ

సోదరి.



ఇది

ఆచంట సూర్యనారాయణ రాజుగారిచే

రచియింపఁబడి



హిందూసుందరి పత్రికాధిపతులగు

సత్తిరాజు సీతారామయ్యగారిచే

స్వకీయ

దేశోపకారి ముద్రాక్షరశాలయందు ముద్రించి


ప్రచురింపఁ బడియె.



కంతేరు :—: కృష్ణాజిల్లా

1911

వెల రు 0-1-0



శ్రీరస్తు.

సోదరి.

మొదటి ప్రకరణము.

నూఱు గజములకంటె నెక్కువ వెడల్పు లేదు. అది చిన్న సెలయేఱు. అది పాఱుచుండెడి ప్రదేశములోఁ దనకు సాధ్యమయినంత జలమును కానుకగాఁ దనయజమానురాలగు గంగానదీదేవికి సమర్పించు చున్నది. వేసవికాలమందుఁగూడ విశాఖపట్టణ మండలములోని కొన్ని సెలయేళ్లవలె కాక చల్లనిజలము పాఱుచుండును. ఈసెలయేఱుపుట్టిన కొండలు హిమాలయ పర్వతములకుఁ జెంతనే యుండుటచేత వేసవికాలములో మంచుకరఁగి నీరై యీయేటినిండఁ బాఱుచుండును.

ఆయేఱు మన భూగోళగ్రంథములందుఁగాని విపులముగా నాయా జలపరిశోధకముల విశదీకరింపఁబడిన పటములందుఁగాని కానరానంతచిన్నది. దానినిప్పుడేపేరునఁ బిలుతురో చెప్పఁజాలము కాని, యీసెలయేటికి బూర్వము "పవిత్ర,, యనుపేరుండెను. ఇప్పటికైనను ఆసెలయేటికంతకుఁగాక పోయినఁ గొంతవఱకైన నాపేరుండకపోదు.

జనులు కాఁపురముండుటకు నలయువసతులలో నీటివసతి మొట్టమొదటిది. ఎఱ తెఱఁగుండక సర్వకాలములు నీరీ సెలయేటిలో నుండుటచేఁ బెక్కుగ్రామములు రెండుప్రక్కలనుండునని చదువరులూహింపక పోరు. మనకథ యీయేటియొడ్డుననున్న గ్రామములలో శ్రీరామపురమందు జరిగినది. ఆహా! ఎంతపుణ్యముఁ జేసికొని శ్రీరాముఁడు కౌసల్యాగర్భమున నుద్భవించెనోగాని యీమహామహుని నామము, గ్రామము

నకుఁ జేసపెట్టిరో, యిండ్లకుఁ బేరుపెట్టిరో, పుత్రికాపుత్రులకుఁ బేరుపెట్టిరో, యిట్లేనో యొక యాధారము స్మరియింపని హిందూకుటుంబమా సేతుహిమాచలపర్యంత పరివ్యాప్తవిశాల ప్రదేశములో నొక్కటియునను గానరాదు. మహారాజాధిరాజు మొదలు గర్భదరిద్రుని వఱకుగల హిందువులా మహాత్ముని పవిత్రనామమును, తాము జాలిఁ జూపవలసివచ్చినప్పుడెల్లఁ దలంతురు. వేయేలనైన నమేయాతఁడని నమ్మి తన్నామస్మరణము చేత నే ముక్తి కలదనియు, ఆతని చారిత్రము వినుటచే పాపహరణమగుననియు నమ్మి దేవాలయములు భజనశాలలు కట్టించి గొలుచుచున్నారుగదా? అట్టి శ్రీరామభక్తులలో నొకఁడైతాను కట్టించిన యీగ్రామమునకా పేరు పెట్టి యే పుణ్యాత్ముఁడో తనయభిలాషతీర్చుకొనెను. భగవంతునియవతారమని హిందువులు నమ్మిన శ్రీరాముని పేరు పెట్టుటచేతఁగాదుగాని యాగ్రామము స్వభావసిద్ధముగానే సమస్తసదుపాయములు కలిగి దానివంటి పెక్కితర గ్రామములకంటె వాసికెక్కియున్నది. పట్టణములకుండెడు సదుపాయములు లేవుగాని మనకృష్ణా గోదావరీ మండలములందని గ్రామములవలెఁ బెంటకుప్పలు పేడపోగులు ఎగుడు దిగుళ్లు గల వంకరటింకర వీధులు లేక తీర్చినట్లు వీధులును, ఇరుప్రక్కల మంచి మంచి గృహములును, పురముచుట్టును, ఏటిపొడుగునను తోటలును కల, యా శ్రీరామపురమును హఠాత్తుగాఁ జూచిన నాఁడొక పారిశుద్ధ్యసంఘము పాలించు నొకపట్టణమనిగాని నొకబుద్ధిమంతుఁడైన చిన్నరాజు కాఁపురముండు గ్రామమనిగాని తలంపకపోఁడు. గ్రామమునకు పొడుగునను ఏటియొడ్డున వెడల్పైన రాతిమెట్లు కట్టఁబడియున్నవి. బట్టలుతుకువారలు, స్నానము చేయుఁదలఁచినవారు, పాత్రలు తోముకొనువారు, ప్రవాహమునకు దిగువభాగమందుఁ దమపనులు చేసికొనవలయునే కాని యితరచోట్ల సేయనీయరు. ఒకవేళఁ జేసినచో శిక్షించువారు లేరుగాని యాగ్రామవాసులు తామేర్పఱచుకొనిన నిర్ణయమును దాటుటకు యత్నిం

పను. ప్రజలింత శుచియందు నిలకడ యైన బుద్ధికలిగి యుండుటకును, ఆ గ్రామమంత పరిశుభ్రముగా నుండుటకును, ఆగ్రామనివాసియగు కాశీపతిసన్నబాబుగారు కారకులు. ఆయనభాగ్యవంతుఁడు. హంస పురము, ద్వారగ్రామము అను రెండుచిన్న గ్రామములలో భూములెన్నియో కలవు. ఏఁడాదికి సుమారు రు 6000 ల ఆదాయమువచ్చును. ఆయన యే పట్టణమందైనఁ గాఁపురముండక శ్రీరామపురమందలి సౌఖ్యమునుఁగాంచి యచ్చటస్థలము సంపాదించి చక్కని మేడ యొకటి కట్టుకొనియుండెను. ఆయింటికి సింహద్వారమున్నను ప్రక్కనుమరియొక గుమ్మముకలదు. అది పుష్పలతోటలోనికి గుమ్మము. ఆ పుష్పవనమున చక్కని సన్నని మార్గములుకలవు ఆత్రోవలకిరు కెలంకుల సుమారము రెండడుగుల వెడల్పునఁ బెరుగు ముద్దులమూటగట్టు పుష్పముల మొక్కలు బారులుతీరియుండును. ఆ తోటమధ్యమునన్న గచ్చుమోరినుండి యీ పూలతోటకు తోటమాలులు నీరుతోడుచుందురు. ఈమేడకు ప్రక్క[illegible] కాఁపురమున్నది. ఆమెయింటికి నొకించుక దూరమున నొక చిన్న పూరియిల్లు కలదు. అందు భార్యాభర్తలు కాఁపురముండిరి. తనదారిద్ర్యమునకు విచారించుచుఁ గాలముగడుపుకొను నుపాయము వెతకుటలేదు సరిగదా? మీఁదుమిక్కిలి యీ పెనిమిటి మగలక్షణుఁడై కఠినాత్ముఁడై యోగ్యురాలయిన తన భార్యనుఁ గొట్టుచుండెను. నాఁడా భార్యను శిక్షించుటకుఁ గారణము భర్త కోరినవస్తువు తెచ్చి వండకపోవుటయే. భర్తను తిరస్కరించు నుద్దేశము పాపమా స్త్రీకి లేదు. దారిద్ర్యము, భర్తసంపాదనతక్కువ. వాఁడుకోరినవస్తువు గృహమునలేదు. తనకుఁబరిచయముఁగల వారియిండ్లకుఁబోయి యా వస్తువు సంపాదింపఁబోయినది కాని లభింపలేదు. ఇంకనామె యేమిసేయఁగలదు? ఆనేరమునకై శిక్షననుభవించుచున్నది. ఇది యీదినమున గాఁజినశిక్ష. శిక్షలేనిదినము, నిరాహారముగానిదినము లేదు. మగఁడు కొట్టిన దెబ్బల కామెయింతి యేడ్చుచున్నది. తాను [illegible] నింటిలోను

న్న యీఁదుదానికెట్లా నస్పృహసాధ్యపడునని యించుకయైన యోచింపక మీఁదుమిక్కిలి నోటికివచ్చినట్లు దిట్టుచుండెను. ఆగంపగయ్యాళియంత యుండనయిన్నటి సమ్మముగా నిలిచియున్న తారవిని "అటువంటి మగని మొగముపై నిప్పులుపోయవలెన,, ని పలికెను.

జయగోపాలునిభార్య పుష్పలతోటలోనికిఁ బంపు గుమ్మములో నిలిచియుండి తారఁబలికిన పలుకులు కరిగిలుని మనసున నాటఁగా "భర్తయెంత కఠినాత్ముఁడైనను భార్యయట్లు కోరదు" ని పలికెను. తారయామె కన్నంతె సున్నితమైన మనసుకలదికాదు. ఈమాటవిని తార "యిటువంటి నిర్భాగ్యుఁడును కూరిచుఁడును అగు భర్తతోఁగాపురము సేయుటకంటెు నేను జన్మముల వఱకు విధవనై యుండుటయే మేలు,, ని పలికి యింటఁ బ్రవేశింపఁగ మా పెనఁగనీయక లోనికిఁజనియె. వెంటనే జయగోపాలుని భార్యయుఁ దలుపు వేసి చక్కవచ్చెను.

రెండవ ప్రకరణము.



తోటలో నూతిచెంతనున్న చిన్నతిన్నెపయి శకెకళగూర్చుండి తన లోఁ దానిట్లనుకొనియె. "నాభర్త యొకానొకప్పుడు నామీఁదఁ దీవ్రముగ నాగ్రహముఁ జూపినను' తారపలికినంత తెగువతో నామెతలంచినంత కఠినముగా నాభర్తనుఁగూర్చి యెన్నఁడు నేననుకొనఁ దగినవేరమేమియు నాకు గాన్పింపకున్నది. భర్తయాగ్రహో యత్తుఁడైనను, నిముసములో తిరిగి ప్రసన్నునిగాఁ జేసికొనుశక్తి స్త్రీయందు సహజముగాఁగలదు. స్త్రీకినోర్పు' మంచివర్తనము, భర్తపై నిష్కల్మషమైన ప్రేమయుండినను మొదల భర్తనుఁ బ్రసన్నునిఁజేయుశక్తి పుట్టును. ప్రసన్నుఁడు కాఁగా నేపశ్చాత్తాప మొందును. మనయాత్మబంధుజనులకుఁ జేయునుపకారముయు కడ భర్తకిష్టములేనిది కావచ్చును. అప్పుడునుఁడము సేయుపని యోగ్య

మైనదేయని యంతరాత్మ బోధించినపుడు శాంతవచనములతో భర్తను ననుం దిప్పయత్నింప వలయును. ఎప్పుడయినను భర్తధర్మము న్యాయముపిడిచి యన్యాయమునకొడిగట్టినపుడు జేతనయినచోం దానుగానిచే తగాకున్నచో నాతనిసన్మార్గమునకుం ద్రిప్పంగలిగిన యధికారము నేగాని వాని మంచిత్రోవకుం దెచ్చుట స్త్రీకవసరము. ఈసందర్భమునంగూడ భర్తకుక్షేమమే యోగ్యురాలు కోరును. గాని స్త్రీయెంత విసిగినను తా నచెప్పినట్లు కోరదు. ఈరీతిగాం దలంచుకొనుచున్నపుడు భర్త దేశాంతరమునందుండుటచేం దనహృదయకమలమున నడగియున్న మరందమునంబోలినయనురాగము మనసునందట్టిగానింక నచ్చటనుండలేక వెంటనే శయనగృహంబునకుంబోయి భర్తపరుండినచోటం బరుండి యాతండుతలక్రింద బెట్టుకొను దిండుకుతీసి వాసనచూచి వెంటనే లేచి తలుపుచేరవేసి చప్పు-చప్పునం బెట్టెలోనున్న తనభర్తృ తేజః పటమునుం దీసినమస్కరించిముద్దాడితనయెదం జేర్చుకొని యాపెట్టెలోనేయున్న భర్తవ్రాసినయుత్తరములలోంగొన్నిచదివి విచారముచే నచ్చుగన్నీటినిం దుడుచుకొనుచుండెను. ఆహా. ప్రేమయెంతకుఁజేయు! దూరదేశమందున్న భర్తపై యోగ్యురాలగు భార్యనూపెడు ప్రేమయెంతయో, మనసునంబడు బాధయెంతయో తెలిసికొనం గోరువారు స్వయముగా ననుభవింప వలయును. లేదా శశికళాహృదయమునం జొచ్చిపరిశీలింప వలయునుగాని, వ్రాసిచెప్పుటసాధ్యము. శశికళ యిపుడుచూపు ననురాగము యోచింపంగా భార్యాభర్తకుల యన్యోన్యానురాగము వారికి స్నేహమారంభమైనది మొదలు వారివయసుతోం బెరుగుచుండు నేమోయని తోంచుచున్నది. నిశ్చయముగాం జెప్పను. శశికళకన్యకావని మీరలే యెఱుంగుదురు. వివాహితభర్తతోసదివరకుం బదియాఱేండ్లు కాంపురముచేసినయువతి మూర్ఖురాలుకాదు. విమర్శనజ్ఞ, ధైర్యముకలది. తానుచేపట్టినకార్యము న్యాయమైనదనితోచిన నింకనెన్ని కష్టములైనను నోర్చుటకుం బ్రాణములకు

భంగమువచ్చునను లక్ష్యముసేయున్నట్టి సాహసిక. భర్తపై నిష్కల్మషమైన ప్రేమకలది. సుగాగాసంతానవతి. ఇంతకుఁబూర్వము పదియాఱేండ్లొక్కట ణ్ణాను వివాహక యున్నవారైనను. ఆకాలమంతయు వత్సరమొకనిముష ప్రాయముగానున్నట్లు తోఁచెనేగాని యిపుడుభర్తచెంతలేని సమయమున నకస్మాత్తుగా మధురమగు ప్రేమ మనసునఁజనియించుటచే పాపమా లలనామణికిక్షణమొక వత్సరముగఁగంటెను దీర్ఘమైనట్లు తోఁచుచున్నది ఏమిచేయఁగలదు? భర్తకడకు మఱునాఁడు పైనమగుటకునిశ్చయించినది, కానియదిసాధ్యముగునట్లు తోఁచదేమ. ఇట్లాగదిలోనుండఁగానే యమ్మాయని పిలుపు వినఁబడెను. ఆపిలుపునకుఁదిరిగి ప్రత్యుత్తర మిచ్చుటకే విసుగుపుట్టించునంతటి ప్రేమమనసులో నుద్భవించినది. తిరిగిపలుక కుండుటచే మఱల "అమ్మాయీ! [illegible] అని బిగ్గరకేక వినఁబడెను. "గదిలోనుంటిని,, అనిమాత్రము [illegible] ది.

పదునాఱేండ్లు భర్తతోఁ గాఁపురముచేసి సంతానవతియైన యువతి యౌవనవంతురాలై నూతనముగా భర్తతో మైత్రి చేసికొనుచుండుకోమలివలె మోహపరవశురాలగుట [illegible]ము కలిగింపకపోదు. భర్త జ్ఞాపకమువచ్చి మోహపరబుద్ధియుప్పొ [illegible] గదివిడచివెళ్ళక, వెనుక వినఁబడిన కేకకు లక్ష్యముంచక భ [illegible] వచ్చి బోధించుకొనుచుండెగా నిందుకమఱు [illegible] రాత్రిపై నొక పడవలోబ్రయాణముచేసి యొక [illegible] యందున్న మనోహరమగు సౌధమునెక్కియచ్చట తన [illegible] భర్తను గాఢాలింగనము చేసినట్లుకలగని, యులికిపడిలేచి, [illegible] సౌధము భర్తమాయమగుటజూచి మఱింతచింతింపఁజొచ్చెను. మోహముముప్పి వికారములనుఁ బుట్టించెను. శశికళయధికలగాఁగ్రహించి యిట్లుతలంచుకొన సాగెను. "దైవానుగ్రహముఁదిరిగి నేనుభర్తను గలిసికొనునంతవఱకు [illegible] ప్రణయకలహముచే నా హృదయేశుసమీపమునకు నుప్పింపను. ఎప్పుడునుమరిగవంతునిగాఁదలంచి చేతులా

ర సేవజేసెదను. నాభాగ్యము, నాసంతానము, నాతలిదండ్రులు నాభర్తతో సరిగావు. ఆయనలోనే నాకీలోకమున్నది. ఆయనచిరునవ్వే నాకు వేయిచంద్రులకాంతి" ఈతీరున నొంటరిగా గదిలోఁ దలపోసి యామోహ సాగరమీద సాగెను.

మూడవ ప్రకరణము

"అమ్మాయీ శశికళా,, యని తల్లి విభావతి కేకవేసెను. కాళీప్రసన్న బాబునకు శశికళ యొక్క తెయే [illegible]తెఁ. పుత్రులు లేరు. శశికళకుని ద్దపుత్రులును, ఇద్దరుకు[illegible]గలరు. వారందఱికి విభావతి కన్న చనువు. ఆమె మేనకూతురి[illegible]సుండెను. నారియా స్త్రియంతయు శశికళకే రావలసియున్న[illegible] ల్లుఁడగు జయగోపాలబాబు తన యూరువిడిచి యీ గ్రామమ[illegible]వారింటనే యుండెను. జయగోపాల బాబిల్లటపు టల్లుఁడై యత్తవారింటనున్నను కాళీప్రసన్న బాబుగాని విభావతిగాని యాయనయం దణుమాత్రమైన, యలక్ష్యములేని గౌరవముఁ జూపుచుండిరి. ఎంతో యెక్కువ మూర్తి భా[illegible]ములను నన్నుచుండుటజే రాజువలెఁ గాలముపుచ్చు వచ్చునని సంతోషమొందుచుండెను. భార్యాభర్తలన్యో[illegible]గముకలవారు. దైవానుగ్రహమున సంతానవంతులు. ఎవ్వరి[illegible]లేక సుఖముగానుండిరి. కాళీప్రసన్న బాబు తనకుఁబుత్రియే [illegible]ధానమని నమ్మి తనయాస్తిని జాగ్రత్తగా వృద్ధిచేసికొనుచున్నను ధర్మకార్యములకు వెనుకంజవేయువాఁడుకాఁడు. అదిచిన్న గ్రామమైనను, అందలి బాలుర మూర్ఖులగుదురేమోయని యొకపాఠశాల పెట్టించి దానికై యొక భవనము నిర్మించి యిచ్చెను. జయగోపాల బాబుకూడ విద్యాభివృద్ధియం దభిలాష కలవాఁడై తనకుఁ

దోఁచినప్పుడెల్ల నచటికేగి యుపాధ్యాయులొనరించుపని విమర్శించుచుం డెను. ఐనను ఈతనియందు లోభగుణమున్నదని మామగారు గ్రహించి తనయనంతరమున శశికళను ఒప్పించి యీవృథా వ్యయము మేలనని పాఠశాలయెత్తివేయునేమోయని సంశయించి యాపాఠశాల శాశ్వతముగా జరుగుటకుఁ దగినభూవసతిని పట్టా వ్రాసి రిజస్టరీ చేయించి యిచ్చివేసెను. పరిసరా తీరమున తోటిమొల్లి కాళీప్రసన్న బాబు కట్టించినవే. ఈ పుణ్యాత్మునకుఁ బెక్కుతోటలుండుటచే నాయాఋతువులలోఁ బండెడు పండ్లలోఁగొన్నిటిని శ్రీరామ పురములోని, బీదలకిచ్చుచుండెడివాఁడు. శీతకాలము రాఁగానే శక్తిలేని వారికి కంబళులనుఁగొని పంచిపెట్టుచుండెడి వాఁడు. ఇంతటి మహోపకారి పురవాసుల యుపయోగార్థ మొక వైద్యశాలనుఁ బెట్టించుట మఱచిపోఁడుగదా. శ్రీరామపురమునకుఁ గావలసిన సమపాయము లన్నిటినిఁ బూర్తిచేయుటకీ పుణ్యాత్ముఁడే కారకుఁడు. ఏకార్యముఁదలపెట్టినను సగము సొమ్ము మహోత్సాహ మిచ్చుచుండెను. ఈయనమంచితనముచే గ్రామములోనివారు తక్కినసొమ్ము పూర్తిచేసికొని యీయనచేతికిచ్చుచుండిరి. ఈయనయందు గ్రామములోనివారి కెంతఅధిక గౌరవముండెనని వ్రాయఁబనిలేదు.

ఇంకవిభావతి నిరంతరముతన కుటుంబ క్షేమ సంరక్షణలో మునిఁగియున్నను భర్తయందాదరము మఱచిపోలేదు. ఎంతపనియున్నను సరే వేళతప్పకుండఁ దనగృహమందు నీశాన్యమూల నిర్మింపఁబడియున్నయొకస్థలమందుఁ జక్కనిముగ్గులుంచి యిష్టదైవమును నిలిపి పూజలు సల్పుచుండును. ఇంటిలో నేర్పడిన యుండటికి సేవకులకుఁ దగినపని నిర్ణయించుచు గృహమును పరిశుభ్రముగానుంచి భూలోకస్వర్గము సేయుచుండెను. చదువునేర్చిన యువతియగుటచే నాపురములోని బాలికల యుపయోగార్థమొక బాలికా పాఠశాల నిర్మించి, యదిశాశ్వతముగా నిలుచుటకై భర్తనేమియునడుగక తనస్త్రీధనములోఁ జాలవంతయిచ్చి భూ

వసతియేర్పఱచెను. తానుతీఱికగలిగినపుడు పాఠశాలకుఁబోయి విద్యార్థినులకుఁ బాఠములు చెప్పుచుండును. తనమనుమలను మనుమ రాండ్రను గృహమందే విద్యనేర్పుచు వేళకాఁగానే పాఠశాలలకుఁ బంపుచుండెను. పండుగలు వచ్చునపుడుగాని తనగృహములో వ్రతములు సలుపునపుడు గాని పుణ్యస్త్రీలను పేరంటమునకుఁ బిలుచునపుడు తనభాగ్య గర్వముఁ జూపకయుచితాలంకారములధరించి యొకమనుమరాలినిఁజంకఁబెట్టుకొని యూరిలోని నాలుగువీధులకుఁబోయి యాహ్వానము సేయుచుండును. తనయింటికివచ్చిన యువతులను నాచారానుసారముగా గౌరవించి తాంబూలములిచ్చి పంపుచుండును. ఒక్కొకనాఁడు వారందఱుకూర్చుండినపుడు వారిస్వభాషలో వ్రాయఁబడిన గ్రంథములజదివి తాత్పర్యముబోధించుచుండును. శశికళయు విద్యయందుఁగాని యితరకాంతామణులకు గౌరవము సూపుటయందుఁగాని తల్లికిఁ దీసిపోవునది కాదు. ఆహా! ఆకుటుంబమెంత శ్లాఘాపాత్రముగానున్నది. ఆరీతి భాగ్యవంతులు మనగ్రామములలో లేకపోలేదు. వారిగ్రామములలో వారికే యెంతోయవసరమైనసమ పాయములనయినఁ జేయింపనిచ్ఛగింపని భాగ్యవంతులనెందఱినో యెఱుంగుదుము. భాగ్యము భగవంతుఁ డొసఁగినందుకీరీతిగా యోగ్యవ్యయము సేయుచుండిననే యాభాగ్యము సార్థకమైనది. దేశోపయోగమునకై వినయోగింపని భాగ్యము భాగ్యముకాదు.

ఈరితిగా సర్వజన శ్లాఘ్యులైన యీదంపతులకుఁ బుత్రుడు పుట్టలేదనియూరిలోనివారికున్న చింతలో గొంతయైన పీరనుభవింపకతమకుగలిగినపుత్రికతోనే తృప్తిఁగాంచియుండిరి. తండ్రియాస్తి తనకేవచ్చునని నమ్మియుండిన శశికళకు ముప్పదియేండ్లు వచ్చినతర్వాత సోదరుఁడు గలిగెనని వినినపుడు శశికళకు నాశ్చర్యము కలుగకపోలేదు. ఆశాభంగమగుటచే మనసు కలేలుమనకపోదని యితరులూహించినను, ఆమెయనసావార్తవినినపుడెట్లుండెనో కనిపెట్టశక్యముకాలేదు. తనభర్తకావిశేషముగా

నాదాయమునచ్చు నాస్తికలవాఁడుకాఁడు గనుకను, తానుచిన్నతనము నుండియు భాగ్యవంతులగు తలిదండ్రులయొద్దఁ బెరిగియుండిన సంతానవతియగుటచేతను ఈయాస్తివచ్చునుగదాయని భర్త వేఱొకవృత్తికింతవఱకు యత్నింపకుండుస్థితిలో హఠాత్తుగా నాశాభంగ మగుటచేతను తనభావిస్థితినిఁగురించి శశికళా హృదయమునవిచారముకలుగకపోలేదు. కాని మగబిడ్డకై వాచిపోయి యూరిలో నేయిల్లాలు మగబిడ్డ కనినను మిక్కిలి వేగముగాఁదనయున్నత స్థితినైనఁ బాటింపక పురిటింటికేగియా నూనెగుడ్డనుఁజూచి దూరముగానుండియే ముద్దుపెట్టుచు బాలింతరాలిని నెంతోపుణ్యముఁజేసికొనిన దానవని మెచ్చుకొనుచున్న విభావతికి నేటికిమనోరథము పూర్తియైనదని సంతోషమొందెను. పుట్టింటి వంశాభివృద్ధికోరనియాఁడుది లోకములోనుండునా? పేదలకుఁ బుత్రులు కలిగినపుడు వారలపొందు సంతోషమునకంటెఁ భాగ్యవంతులకు సుతులుకలిగినపుడు వారలొందుసంతోష మెక్కువగా నుండకపోదు. కుమారునికై వాచిపోయి వాచిపోయి తుదకునిరాశచెందియున్న భాగ్యవంతులకుఁ గామారావస్థలోఁ బుత్రుఁడుపుట్టుటచే వారికెంతయేని యానందము కలుగుచుండును. లోకోపకారముసేయుచు సజ్జనులనిపేరుగాంచిన యిటువంటి ధనికులయినవారికిఁ దనయుఁడుద్భవించుట మఱింతయానంద కరము. కాళీప్రసన్న బాబునకుఁ బుత్రుఁడుకలుగుటచే వారికిస్వభావముగాఁ గలుగునానందమునకంటెఁ దత్పురీ వాసులొందు సంతోషమునకు మితములేకుండెను. ఈబాలుఁడుదయించుటచే నూరిలోనివార లెన్నో యుత్సవములఁజేసిరి. కాంతికినిజమగు నధికారియగు సూర్యుఁడుదయింపఁ గానే యొరువు తెచ్చుకున్న కాంతితో నదివఱకు మిసమిసలాడిన చంద్రుఁడుకాంతి హీనుఁడైనట్లు జయగోపాలుఁడు తనభావ మఱఁది పుట్టుటకు వెలవెల పోవుచుండెను. తలిదండ్రుల హృదయారవిందములకు బాలభానూదయమువలె నీశిశువుండఁగా గుడ్లగూబకు సూర్యోదయమైనట్లు జయగోపా

లునకుండెను. ఈతనికదివఱకున్న యాశలను అభిప్రాయములను తీసికొని తన రెండుగుప్పిళ్లలోను బెట్టుకొనెనో యనునట్లు మూసికొనియున్న యాశిశువు కరములు పద్మకుట్మలములవలెఁ జెన్నువహింప జయగోపాలుండాశాభంగమొంది జీవనోపాయాన్వేషణమునకు యత్నింపసాగెను. దైవానుగ్రహమున కలిసివచ్చుటచే భార్యాపుత్రాదులను అత్తవారింటదిగవిడిచి తానెక్కడో 'అస్సాము,, ను దేశమునకుఁబోయెను ఇదియే శశికళా జయగోపాలురకు మొదటి యెడబాపు.

నాలుగవ ప్రకరణము



చిరకాలమునకుఁ దనకుఁదమ్ముఁడుకలిగి పుట్టింటి వంశముభువిలో నిలుచుటకు వలనేర్పడుటచేతను ఈశిశువుమూలమునఁ దనభర్త దూరదేశమేగి యదివఱకెన్నడనుభవింపని వియోగవుబాధ కూర్చుటచేతను, శశికళకు మోదఖేదములు సమానముగానుండెను. కాని తెలివిగలదగుటచేఁ దనవిచారమును తల్లిగ్రహించి యెక్కడ చింతించునోయని భర్త యెడబాపుచే గలుగుచింతను లోనణగద్రొక్కి సోదరుఁడుపుట్టుటచేగలుగు తనసంతోషము కనుపఱచుచుండెను. ఇట్లుండఁగాఁ గాలవశమునఁదన కుమారుని ముద్దుముచ్చటలుతీరకయే తల్లిపరలోకమునకేగుట తటస్థమయ్యెను. నరుఁడెంత ధైర్యశాలియైనను, భాగ్యవంతుఁడైనను మఱియేమియైనను, తనకుండుసామర్థ్యము లెట్లుపయోగించినను, ఒక్కనిమిషమైనఁ దనయాయువు పొడుగించుకొనలేఁడుగదా? తల్లిమరణసమయమునఁ దన కుమారుని శశికళ చేతిలో నునిచి "వీనిభారమునీది,, యని యప్పగించి మరణించెను. ఆశిశువు తల్లియెఱుంగని వాఁడుగనుక నానాఁటికి సహజముగు ననుభవజ్ఞానము వచ్చుచున్నకొలఁదిసోదరినే తల్లిగాభావింపఁదొడంగె

ను. అట్లేగదా, మాతృహీనశిశువులు తమ్ముఁబెంచినవారిపై మాతృప్రే
మగలిగి యుండుట యాశ్చర్యముకాదు. ఈశిశువే తనభర్త దూరదేశ
ముద్యోగమునకై పోవుటకుఁగారణభూతుఁడయినను, తల్లితనచేతిలోఁ బె
ట్టినదిగనుకను, తానుసంతానవతియై పిల్లలయందలి ప్రేమచవిచూచియు
న్నదిగనుకను, ఆసోదరునిఁ గడుజాగ్రత్తతో బెంచుకొనుచుండెను. తల్లి
మరణించినవార్త భర్తకు శశికళపంపినదికాని యాతఁడు రాలేదు. కాళీ
ప్రసన్నబాబు కుమారుని యభివృద్ధి సంతోషదాయకమైనను, భార్యావి
యోగదుఃఖముచేఁ గృశింపక తీరినదికాదు. చిరకాలము వఱకు మగబిడ్డ
కై వాచివాచి తుదకులభించినను చేతులారా బెంచుటకుఁ దనభార్యకు
ప్రాప్తములేకపోయెనదనియు, పుత్రుని యభివృద్ధిచూచుకొని సంతోష
మొందెడు ప్రాప్తిలేకపోయెనదనియుఁ దలంచుకొని యొక్కొకసారి కన్ను
లనీరుపెట్టుకొనుచుండెడివాఁడు. ఎంతభాగ్యమున్నను భార్యావియోగ
దుఃఖము భరింపరానిదేగదా? అందులో మాతృహీనశిశువును గాంచిన
తండ్రికి గుండెలు బ్రద్దలగుటలో వింతలేదు. శిశువు నానాఁటఁ బెరిగి తప్ప
టడుగులు పెట్టుచుండెను. చిన్నచిన్నమాటలు పలుకనేర్చెను, సోదరిని
"జీజీ" అని పిలుచుచుండెను. మఱియొకప్పుడు "జీజీమా" యని పిలుచు
చుండెడివాఁడు. తనపిల్లలప్పటప్పుడు పోట్లాడుచున్నను శశికళ శిశుపక్ష
మవలంబించి తనపిల్లలనే కూకలువేయుచుండెను. తల్లిలేనిపిల్లవాఁడుగనుక
వాని నేరమంతగాఁ బరిగణింపకుండెను. ఏదేనితినుబండారపు వస్తువున్న
యెడల ముందుగాసోదరునికిఁబెట్టి యాపైని తనబిడ్డలకుఁ బెట్టుచుండెను.
ఈరీతిగా బాలుఁడుతన యప్పగారిప్రేమను చూఱగొనెను. ఈపిల్లవాని
కి రెండేండ్లవయసు వచ్చునప్పటికి పాపము కాళీప్రసన్నబాబునకుఁ దీర్ఘరో
గమంకురించెను. భాగ్యవంతుఁడౌటచే ఘనవైద్యునిఁ జేరువనున్న పట్టణ
మునుండి రప్పించెనుకాని కాలమాసన్నమైనవానికి నౌషధమేమిపని
సేయగలదు? పుచ్చుకొన్న యౌషధములదారివేఱుగాను, రోగముత్రో

వవేఋగాను ఉన్నది. తనకు బ్రతుకునన్న యాసలేదని వైద్యుండు తెలు
పంగానే తనభర్తను తత్క్షణము రమ్మని యొకతంతివార్త పంపినది. భార్యయి
చ్చినతంతివార్తనుం జూచి జయగోపాలబాబు వెంటనేతనయుద్యోగము
మానుకొని యయోమార్గమున వచ్చెను. ఈనడుమ రెండేండ్లలోను భా
ర్యాభర్తలకు నుత్తరప్రత్యుత్తరములు జరుగకపోలేదు. భర్తపై మన
సుపోయినపుడెల్లం దానూఱట నెందుటకై యీయుత్తరము లెంతేని స
హాయపడినవి. భర్త రాంగానే తమ్మునిం జంకం బెట్టుకొని తక్కినతన సంత
తిని వెంటంబెట్టుకొని విచారవదనముతో భర్తకెదురేగినది. ప్రియభర్త
వచ్చినపుడెల్లా లెట్లు మర్యాద లొనరించునో యట్లుసేయుటలో శశికళ
యణుమాత్రము లోపముసేయలేదు. తండ్రికి వచ్చిపోయెడు ప్రాణము
లోనున్న దుస్థితి తనమనసు వేచుచున్నను భర్తయందలిప్రేమ మర్యాద
లన్నియుం జేయంబురికొల్పెను. జయగోపాలబాబు భార్యాదిబంధుచయ
మునుం జూచి యూఱడించి మామగారున్న గదిలోనికిం బోయి చూచెను.
కాళీప్రసన్నబాబున కప్పటికి స్మారకముతప్పిపోలేదు. "నాయనా! నాకు
మారుడు నీలమణిని నీయధీనముం జేసితిని. తల్లియిదివఱకే వానిని శశికళ
కప్పగించినది నేనునీపరము సేయుచున్నాను. కావున మీదంపతులిరువు
రా బాలుని వృద్ధిలోనికిం దెచ్చుభారము వహింపుండు" ని కన్నీరుగారం జెప్ప
గించెను. ఆస్థితిలో జయగోపాలబాబు మాఱు పలుకక "చిత్తము"ని మా
త్రముపలికెను. తనయాస్తిలో మూడువంతులు తనపుత్త్రునకును నాల్గవ
వంతు శశికళకునుం జెందునట్లు మరణశాసనము వ్రాయించి యారాత్రి
యే కాళీప్రసన్నబాబు పరలోకమున కేగెను. ఊరిలోని వారందఱు ప్రతి
గృహమున మరణముతటస్థించినట్లేడ్చిరి. ఆమహాత్ముని సుగుణపుంజము
ల వేయి విధములం గొనియాడిరి. శవము వెంట నూరిలోని వారెల్ల నేగి
రి. గ్రామమున కంతకుం గాఢాంధకారము గ్రమ్మినట్లయ్యెను. జయగో
పాలునకుం గూడ దుఃఖమాంగలేదు. నీలమణిపైం గర్తృత్వమునిలిపి జయ

గోపాలుఁడే మామగారి యుత్తరక్రియలు జరిపెను. మొదటినాటి దుః
ఖమును మఱునాటికిఁ దగ్గిపోవుట సహజముకావునఁ గాలక్రమమున దుః
ఖము తగ్గుచుండెను.

ఐదవ ప్రకరణము.



మామగారు గతించిన కొన్నిదినములవఱకు జయగోపాలుఁడొక
రీతిగానుండెను. కానికాళీప్రసన్నుని దుఃఖమువెనుకపడి తగ్గుచుండగా
నీలమణి పుట్టుటచేఁ దనకురావలసిన యంతయాస్తియుఁ బోయినదిగదా
యనితలంచి యాబాలునసూయతోఁ జూడ మొదలుపెట్టెను, నాటి
నుండి శశికళకు, జిక్కుదశప్రారంభమైనది. జయగోపాలుఁడుతనమనసు
లోనే నీలమణిపై దనకుండునసూయత నణఁగఁద్రొక్కియుండెను. తలిదం
డ్రులు గతించిన యానీలమణిపైఁ దనభర్తకా యవస్తలో నెంతప్రేమ
యుండునో కనుఁగొనయత్నించి యొకనాఁడుభర్తభోజన మైనపిదపసా
విటిలోఁ గూర్చుండి తాంబూలచర్వణ మొనరించునప్పుడిది మంచిసమ
యమని శశికళ తమ్మునినెత్తుకొని యాబాలుడాడుముద్దు పలుకులకునవ్వు
చుభర్తకడకువచ్చెను. నీలమణిసోదరీకంఠముకౌఁగలించియుండెను. భర్త
చెంతకువచ్చి తమ్మునిఁబిలిచి "నీలమణీ! నీబావగారికి నీవిద్యచూపించు
మ,,నినవ్వుచుబలికెను. దుష్టబుద్ధిగల బావగారిముఖమునుఁ జూడనిచ్చ
గింపనట్లు నీలమణిముఖమటు త్రిప్పెను. ఐనను శశికళభర్తకుమఱింతద
గ్గరగాబోయి "బావగారియొడిలోఁ గూర్చుండుమ,,ని నీలమణిని బలవంత
ముగాఁదనకౌఁగిలి వదల్చి కూర్చుండబెట్టబోయెను. బాలుఁడేడ్వమొదలు
పెట్టెను. పైకినల్లటిమసికుప్పవలెనుండి నిప్పురవ్వతగులగానె భగ్గునమండి
పోయిన తుపాకిమందువలెజయగోపాలునిమనసులో నదివఱకణగియుండి

సేయసూయత• నీలమణియొడిలోఁ గూర్చుండఁగా, నింకకంఠీఘాతముకాతేక పైకివచ్చెను. "ఈదుర్మార్గునిమూలముననాయాసలన్నియుఁ గూలిపోయినవ,, నిజయగోపాలుఁడుముఖము జేవురించుకొనిపలికె. శశికళకుగుండెలుకొట్టుకొనెను. నోటమాటరాలేదు. శరీరమువణక నారంభించెను. ఆలోచన వేయివిధముల పోయె, నీలమణిని భుజముపై వేసికొనెను. భర్తచూపిన యసూయతచేనింక బాలునకెప్పుడయినహాని కలుగనేమో యనిసందేహించెను నీలమణికిఁ దామతప్ప మఱియాధారము లేదని యెఱుంగును. భర్తకిష్టము లేనప్పుడెంతకాలము వీనినిదాఁపగలననితలంచెను ఐనను ధైర్యము తెచ్చుకొని భర్తతో "మనముతప్ప నీలమణికి నాధారము లేదుగదా. వీఁడు బాలుఁడు. దైవము మనకీయవలయును గాని నీలమణిమూలమున మనకువచ్చెడి యాస్తిపోయినది గదాయనియెంచుట న్యాయమా? మీరుహాస్యమునకిట్లన్నారు కాఁబోలు,, నని మృదువుగాఁ బలికెను.

"ఛీ! ఛీ! ఎంతయాశాభంగమయినది. ఆకౌమారదశలో నీలమణిపుట్టకపోయినచో, వారికేమిలోపమా? ఈబాలునిమూలమున నేనిపుడుద్యోగము సేయవలసివచ్చినది,,

"ఒకరియాస్తికి నాసింపక మీప్రజ్ఞమీఁద నేనమిత యాస్తి గడించుటవలన ఖ్యాతివచ్చునుగదా? ఈరీతిగా మీరలసహ్యముఁజూపినను, అనరానిమాటలాడినను మనకపఖ్యాతి రాఁగలదు,,

"అపఖ్యాతికి జంకువాఁడను కాను"

"మాతండ్రి నాలుగవ వంతాస్తి నాకిచ్చెనుకదా. అదిమీరుక్రమక్రమముగాన్యాయముగావృద్ధిచేసుకొనరాదా. నావంతుమీకొసంగెదను"

"నీవంతువలన రమారమి పదునైదువందల రూపాయిలు వచ్చును. అంతామనకు రావలసినది పోయినది,,

"అదిగో, అట్టిమాట మనమనరాదు. మనమొకకోరిక కోరునపుడు,

మనలగుఱించి యితరులాగోరిక కోరిన మనకెట్లుండునో యోచించిరేని, యిట్లుమీరనరు,,

" నాయెదుటనుండి పొమ్ము,,

శశికళ యింకేమియు వచింపలేదు. భర్తకసూయకలిగినది. ఈ బాలుఁడెట్లు బ్రతుకఁగలఁడు? ఆయనసాహసము కలవాఁడు. ఏమిసేయుదునో యని తనసోదరుని వేయిగన్నులఁగనిపెట్టుచు క్షణమైన నేమరక కాపాడుచుండెను.

నీలమణి దేనికైన నేడ్చినేని జయగోపాలుఁడంతో విసుకొనుచుండెను. భర్తకిష్టములేని పనియైనను నీలమణినిఁ బెంచుటతప్పినదికాదు. ఒక్కొక్కనాఁడు రాత్రి నీలమణి లేచి యేడ్వనారంభించెడివాఁడు వెంటనే తననిద్రచెడి పోవుచున్నదనిచీదరపడుచు జయగోపాలబాబింతో కసరుచుండెను. వెంటనే శశికళ లేచి చీకటియనిభయపడక యాబాలునిఁ జంకబెట్టుకొని దొడ్డిలోనికిఁ గొంపోవుచు వానినోదార్చుచుండెను. భార్య ఈ రీతిగాఁ జేయుట జయగోపాలబాబునకిష్టములేదు. నీలమణినోదార్చుటకై భార్యయావలకుఁ బోయినపుడు చిన్నకుమారుని నిద్రనుండి లేపి యేడ్పించుచుండెను. బలవంతముగా భర్త కుర్రవానిని లేపియేడ్పించుచాచ్చెనుగదాయని మనసులో ఖేదపడుచు వేగముగావచ్చి వానినిఁ గూడజంకబెట్టుకొని దొడ్డిలోకేగుచుండెను. ఇంతలో మఱియొకపిల్లను లేపెడివాడు. ఆహా! అసూయయెంతపని సేయుచున్నది. ఈరీతిగాభార్యను హింసించుచున్నను శశికళ శాంతముతో సహించియూరకుండెను కాని భర్తపై మనసులోనైన విసుగుకొనలేదు.

ఒకప్పుడు పిల్లలలో బిల్లలు పోట్లాడుచుండుట తటస్థపడెనేని జయగోపాలుడు నీలమణినిఁ గొట్టుచుండెడివాడు. భర్తరానపుడు శశికళ నీలమణి పక్షమవలంబించి తనపిల్లలనే కూకలువేయుచుండెడిది. తల్లిలేనివాఁడుగనుక వానిపక్షమవలంబించినను, జయగోపాలునియొద్ద నీస్థితిగ

ములుమాటికి పెడల్లరి చేయునపుడు దెబ్బలు పడుచుండుట వింతలేదుగాని యెవ్వరల్లరి చేసినను నీలమణికి దెబ్బలు తప్పకుండుట కడుశోచనీయము. నేరము నేర్పులేక పైగా విచారణలేక యూరక నీలమణికి దెబ్బలు తగులు చుండుట వలన శశికళ హృదయమున నెంతయేని చింత పొందుచు యుండెను. "అది న్యాయమా" యని భర్త నడుగక తప్పినది కాదు. "అల్లరికి మూలము వాడే కనుపడినచోట తన్నవలసినదే" యని జయగోపాలుడు ప్రత్యుత్తరమిచ్చునపుడు శశికళ కనులనీరు పెట్టుకొని మాతాపితృలు గతించినందున గదా నీలమణి కిటువంటి యవస్థ తటస్థమైనదని చింతించుచుండెను. నిష్కారణముగా శిక్షనొంది బాలుడు వెక్కి వెక్కి యేడ్చునపుడు శశికళ వానిని దనగదిలోనికి గొంపోయి యేదైన ఫలతింటి గాని యాటవస్తువులను గాని యొసంగి యోదార్చు కొనుచుండెను. ఈరీతిగా శశికళ నీలమణిని బ్రేమించినకొలది జయగోపాలునకు సహ్యము వృద్ధియగుచుండెను, తుదకు శశికళపై జయగోపాల బాబునకది వఱకుండెడు ప్రేమయంతయు నీలమణి మూలమున క్షీణింపదొడంగెను. మనసులో గ్రోధము పెరుగుచున్న భర్తకడ భార్యమూ పెనుశాంతమంతయు వ్యర్థముకాజొచ్చెను.

ఆఱవ ప్రకరణము.



ఈరీతిన చిక్కులుగా కాళీప్రసన్న బాబు కాలధర్మము నొందినతరువాత నాలుగేండ్లు జరుగుటచే నీలమణి కాఱేండ్లుగలవు. సూర్యుడు ధనుర్లగ్నము విడచి మకరమందు ప్రవేశింపబోవునప్పుడు దక్షిణహిందూ దేశమందు గొప్పపండుగ దినములు. ఆదినములలో గృహములను బాగుచేసికొనుట పండుగ దినములలో వీధులలో చక్కని ముగ్గులు పెట్టుట, అ

త్తవారిండ్లనుండి యాఁడువారు తమపుట్టిండ్లకువచ్చుట, అల్లుండ్రను బిలుచుకొనివచ్చుట, వారికిశక్త్యనుసారముగా నూతనవస్త్రములిచ్చి గౌరవించుట, మొదలగునవి యీపండుగ దినములలో జరుగును. అందు మొదటి దినమునకు భోగిపండుగ యనిపేరు. అనాఁడుమన ప్రాంతములందు జిన్నపిల్లలనలంకరించి యొకయాసనముపైఁగూర్చుండఁబెట్టి యాబాలుని లేక బాలిక తలపై ఫలములును నాణెములనుకలిపి భోగిపళ్లుపోయుదురు. ఆతీరుననే బంగాళాదేశములోఁగూడ నిట్లు సోదరులను సోదరిగౌరవించును. ఆయాచారానుసారముగాఁ గార్తికమాసమందు నీలమణిశశికళలంటిస్నానముచేయించి విలువగలవస్త్రముల బహుమతినొసంగి కట్టబెట్టి ఫలములను నాణెములను పైనిఁబోసెను. ఈవేడుకను విలోకించుటకు శశికళయూరిలోని పుణ్యస్త్రీలను పేరంటమునకు నాహ్వానము చేసెను. కుమ్మరించిన ఫలములను నాణెములను వచ్చిన పేరంటాండ్రలోఁ గొందఱేరుకొనిరి. ఆవచ్చినవారిలో తారకూడఁగలదు. శశికళవారినందఱి నుచితరీతి సుగంధద్రవ్యములు మొదలగునవియిచ్చి తాంబూలము లిచ్చునపుడు. తార శశికళతో "రహస్యముగా నీలమణియాస్తి యపహరింపఁదలఁచి పైకిఁబ్రీతిగా గౌరవముచూపుట వింతగానున్నద"నిపలికెను. ఆ మాటకఱకయిన బాణమునాటినట్లు శశికళకు తగిలి దేహమువణకనారంభించి నిశ్చేష్టయైనిలిచెను. కనులనీరు గ్రమ్మనారంభించెను. హృదయము చలించెను. అంతయువిలోకించి తార "ఏమమ్మా శశికళగారూ? అట్లు చూచెదరేమి? మీదంపతులిరువురు నీలమణియాస్తి యపహరింపఁదలంచుటచేతనే దొరతనమువారికిఁ జెల్లించవలసిన పన్ను సకాలమునకుఁ జెల్లింపక నిష్కారణముగా జప్తుచేయించి భూముల వేలము వేయించి నీ భర్తృసోదరునిపేర గొనుట యెవ్వరెఱుంగర"ని పలికెను. ఆమాట శశికళ కెంతకఠినముగా నుండెనో చదువరులూహింప వలయును. అట్లుజరిగెనని శశికళ యెఱుంగదు, కేవలమసత్యమనినమ్మెను, తనభర్తవ్యవహార

ముసందు నీలమణికి నష్టము సేయఁడని నమ్మకము. అందుచే "ఈయపనిం దఁబన్నినవారి నోటఁబురుగులుపడవా?" యనికోపముతోఁ గఠినముగాఁ బలికెను. శశికళ యీయంశమును గూర్చి భర్తనడుగ నువ్విళ్లూరుచుండెను. వచ్చినపేరటాండ్రఁ బంపి భర్తను గాంచి సంగతి నివేదించెను.

"నిజమై యుండును. మా సోదరుఁడంత నీతి తప్పినవాఁడు కాఁడు. తిరిగి మన భూమి మనకీయకపోఁడు. శిస్తు చెల్లింప వలసిన కాలము మించినపుడు దొరతనము వా రూఱకుందురా?"

"మీరేల సకాలమునకుఁ జెల్లింపలేదు?

"నాకిది యే పనియా?

"మనలనమ్ముకొనిన బాలునకు మోసము రాదా?

"రానిమ్ము' నాకేమి?

"న్యాయము కాదు' మీ సోదరునడిగి యాయన వెచ్చఁబెట్టిన సొమ్మిచ్చి భూములు తిరిగి నీలమణి పేర వ్రాయించుఁడు. లేనియెడల మనమపకీర్తిపాలగుదుము.

"వాఁడిప్పుడిచ్చునా? ఇతరులకుఁ బోవుటకంటె మనబంధువర్గములోని వాఁడనుభవింపఁ జూచి మోదింపరాదా?

"నాథా! మనభూముల నితరులట్లు సేసిన సహింతువా?

"ఇప్పుడు మించినదాని కేమి సేతుము?

"ఆయన న్యాయముగా నీయనియెడల వ్యాజ్యము వేసి నీలమణి యాస్తి నిలుపుఁడు.

"నాసోదరునిపై వ్యాజ్యము వేయుట ధర్మమా? కాక మనమెట్లు గెలువఁగలము? కర్చులు దండుగ.

శశికళ యింక మాఱుపలుకక తనగదిలోనికిఁ బోయి యిట్లు చింతింపసాగెను. "నాభర్త స్వార్థపరత్వమూని నిష్కారణము సోదరుని యాస్తి హాని చేయుచున్నారు. భర్త దైవముగదా యని యాయన మార్గము

నే త్రొక్కినయెడల నాతలిదండ్రు లింతదానినిఁజేసి చేతులారనాకప్పగించిన నోరెఱుఁగని బాలుని ద్రోహముచేయవలసి వచ్చును. ఏమిచేయుదును? మగనియాజ్ఞ మీఱుదునా? యాజ్ఞలకులోఁగి సోదరుని హానిచేయుదునా? హా దైవమా? నాకంతయు నీఁదికిఁ దెచ్చితివి? భర్తయు నాపైఁ బూర్వపుటనురాగముఁ జూపుచుండుట లేదు. నీలమణి దిక్కుమాలినవాఁడు? నేనుసంతానవతిని, నీలమణికిఁ జేసెడు ద్రోహము నన్నును నాపిల్లలనుఁ జుట్టుకొనదా? భర్తతలంచినదానికి భిన్నముగా నడుతునంటినేని నదియును హానికరమే? ఏమిచేయుదును? అయ్యయ్యో సాలునకుపదిసేనువేల రూప్యములువచ్చు భూమి నిష్కారణమున్యాక్రాంతమైనది. భర్తవ్యవహారము సరిగాఁజూడరు. నేనాఁడుదానను, కలెక్టరువారివద్దకు వెళ్లి చరిత్రయంతయు నివేదింప నాకుధైర్యము లేదు. కానిమ్ము ఆయనభార్యపేరనొక లేఖవ్రాసెదను. అదిపనిసేయకుండునా? ఈమూఁడు వచ్చెడి నెలలో భార్యాభర్తలు వచ్చెదరని చెప్పుకొనుచున్నారు. ఈమాసముగడచుటకింక రమారమి యిరువదిదినములున్నవి. కానిమ్ము, ఆగ్రామమునకు వచ్చినతరువాత నధికారిభార్యను కలుసుకొనియెద" ననితలంచెను.

ఇట్లుండ నొకనాఁటిరాత్రి నీలమణికి జ్వరమువచ్చెను. పలవరింతలు, కనులవిప్పఁడు. చేయివేసిన చుఱ్ఱుకాలుచున్నది. తెల్లవారినదాఁక శకుంతళకు నిద్రలేదు. జయగోపాలుఁడుచూచి "యింకవీఁడుబ్రతుకుట దుర్లభము," ననెను. "వైద్యునకుఁగాని మనకెట్లుతెలియును. వెంటనే వైద్యునిఁబిలువుఁడు. ఈపాటియుపకారముసేయుఁడ," ని భర్తను వేడెను. ఏవైద్యుఁడును బ్రతికింపలేఁడనిపలుకుచు నొక్కనికేక వేసికొనివచ్చెను. వైద్యుఁడు రోగినిపరీక్షించెను. జయగోపాలుఁడు "అయ్యా! ఇదిసాధ్యమా," యని వైద్యునడిగెను. వాఁడు "దుర్లభమనుకొనియెద. ఆసుగ్రవానిబాధలుఁబెట్టినుం గుమిలింగఁజేయుటకంటె నింకనెమ్మదిగాఁ జావనిచ్చుటమేలు," ని ఫలికెను. శకుంతళ "యిదిపీరిగ్గలు పన్నినపన్నాగము, దైవమేయాధారము,"

ని తలంచుకొని యూరకున్నది. మంచముపైనుండి చాపమీఁదఁ బరుండఁబెట్టెదమని జయగోపాలుఁడు తలంచెను. శశికళ “అట్లు సేయఁ దగదు కాలుసేతులు వెచ్చగానున్నవి. జ్వరము తీవ్రముగానుండెనేకాని శ్వాస మొదలగు మరణచిహ్నములు లేవు. భాగ్యసంపదలో జనియించిన కుఱ్ఱవాని నిష్కారణముగా నేల భూశయనము సేసెదరు? వద్దువద్దు” ని బ్రతిమాలెను. ఇంతలో తెల్లవాఱెను. వైద్యుఁడు వెడలిపోయెను జ్వరమించుకతగ్గలేదు. ఆవైద్యుఁడు భర్త చేసిన కుట్రలోఁ జేరెనని యనుమానించి యాతనిమాత్రవేయలేదు. జయగోపాలబాబు వైద్యునిఁ దెచ్చునప్పుడు వారిద్దఱు నీలమణినిఁ జంపెడు మార్గము మాట్లాడిరి. శశికళ భర్తపాదములపైఁబడి యిట్లుపలికె “నీలమణి జ్వరము తగ్గలేదు. పట్టణమునుండి ఘనవైద్యుని రప్పింపుఁడు?

“ఆయువున్నచో నేమాత్రియయినఁబని సేయును. లేనప్పుడు పట్టణవాసియగు వైద్యుఁడాయువు పోయఁగలఁడా? ఎక్కువ సొమ్ము పుచ్చుకొనక మానఁడు?

“నాకంత్రైనను నిచ్చెద పిలుపింపుఁడు.

“యీవైద్యునే మఱలఁబిలిచెదను?

“వద్దువద్దు వానిచేతఁగాదు.

రెండుజాములయినది శశికళ తమ్మునిఁగనిపెట్టి యుండెను. ఒక్క నీటిబొట్టయినఁ త్రాగలేదు విచారించుచుండెను. భార్యనుగాంచి “పట్టణమునకుఁబోయి వైద్యునిఁదెచ్చెదన,, ని జయగోపాలుఁడొక గుఱ్ఱపుబండినిఁగట్టించుకొని వెళ్లెను. గంపెడాసతో వైద్యునిరాకనిరీక్షించియుండెను. సాయంత్రమైనది. చీఁకటి పడినది. జామురాత్రి యైనది. గడియారము తొమ్మిది కొట్టినది. ఇంతరాత్రియైన నింకరాలేదు. తనకుఁ దోఁచిన ముందేదో వేయుచుండి వైద్యుఁడు వచ్చుచుండెనేమోయని పలుమాఱు గుమ్మములోనికి వెళ్ళి చూచుచు వెంటనే తమ్మునివద్దకు వచ్చుచుం

డెను. భోజనము సేయలేదు. ఇరుగుపొరుగు వారలువచ్చి చూచి వెళ్ళుచుండిరి. రాత్రి తొమ్మిదిన్నర యగునప్పటికి గుఱ్ఱపుడెక్కలు చప్పుడు వినబడెను. శశికళకు నీలమణి రోగముపోయినంత యుత్సాహము కలిగెను. గదిలోనిదీపమును మఱింత యెగసన ద్రోసెను. మర్యాదకు లోపములేకుండ నిలిచియుండి వైద్యుని రాకవేచియుండెను. బండిగుమ్మము ముందాగినది, బండిలోనుండి దిగుచప్పుడు వినబడినది. ఆనిమిషము వేయేండ్లయ్యెను. శశికళ తొంగిచూచెను. జయగోపాలుఁడు తనగదిలోనికి బోయెను. శశికళ తల్లడిల్లెను. జయగోపాలుఁడు కొంతసేపటికి నీలమణి గదిలోనికివచ్చెను. దూరముగానిలిచి ఎట్లున్నది అని యడిగెను. "అట్లే యున్నది. దాహమారంభ మైనది. వైద్యుడేడీ?,, "పట్టణమందు లేడు,, శశికళకింకే మెట్లుండును? భర్తమోసముచేసెనని మఱింతదృఢముగా నిశ్చయించెను. "నేనుతొందరయైన రాచకార్యము మీద దూరముగా బోవలయును. రెండు మూడు దినములలో వత్తును. మనయూరు వైద్యుడువచ్చి చూచుచుండును నేను పైనముమానుకొనవలనుపడదు,, అనిజయగోపాలుఁడు పలికి వెంటనేబయలుదేరి వెడలిపోయెను.

ఏడవ ప్రకరణము.



జారా! జయగోపాలా! ఎంతద్రోహము తలఁచితివి? తల్లిదండ్రులులేనిబాలుఁడు చావుబ్రతుకులమీదనుండఁగాఁబట్టణమునుండి వైద్యుని రప్పించుట యటుండఁ బైఁగానాడుదాని నింటఁ దిగవిడిచి పొరుగూరికేఁగితివిగా? విన్నవారికే జయగోపాలునిచర్య బాగుగాలేదు. ఇంకశశికళ కెట్లుండునో వ్రాయఁబనిలేదు. తమ్ముఁడు జీవింపఁడనియు భర్తకుతన పైనాగ్రహము కలిగెననియు తలంచుకొని కుందుచుండెను. ఎట్లో తెల్లవాఱినది. సూర్యుఁడుదయించెను. స్థితిగతులన్నియు యోచింపఁదొడఁగెను.

ఎన్ని చిక్కులు పడినను సరే తమ్ముని బ్రతికించుట యుక్త కార్యమని నిశ్చయించినది. వెంటనే సేవకునిం బిలిచి యొక పడవవానిని రప్పించెను. కేవల నిర్ణయించుకొనినది వెంటనే తన పిల్లల నింటిలోనున్న సేవకుల కప్పగించి యిరుగు పొరుగు వారలకు నప్పచెప్పి కొంచెము వయసు వచ్చిన పెద్దకుమార్తెకు ధైర్యము చెప్పి తన తమ్ముని వెంట బెట్టుకొని యా పడవ నెక్కి పట్టణమున కేగెను. ఒక గౌరవనీయురాలింట బసదిగి యామె సేవకులచే వైద్యునకు వర్తమానమంపినది. వైద్యుడు పట్టణమందే యుండెను. నిన్నటి దినము కూడ నచ్చటనే యుండెను. జయగోపాలుడాయన కొఱకై రాలేదని తెలిసెను. భర్త చేసిన మోసమునకై పొంగుచువచ్చు కంటె దమ్ముని పైపడుచున్న చిక్కటమగులచే వైద్యుని పాదముల పైబడవేసెను. ఆతడు రోగిని నిదానించి మూత్రాదుల పరీక్షించి యౌషధ మొసగెను. రోగము ముదుర నారంభించెను మఱునాడే జయగోపాలుడు వచ్చెను.

భార్య పట్టణమునకుం బోవుట వినినంతనే తాటికాయలంతటి గ్రుడ్లు పెట్టుకొని కంటంబడినంత మ్రింగివేయునంతటి కోపము తెచ్చుకొని పడఘుట్టన చేయుచు మండిపడి సేవకునిం బిలిచి తక్షణమే యింటికి రమ్మనుమని భార్యకు వర్తమానము చేసెను. వైద్యుడు మందీయనారంభించెను. గుణమిచ్చుచుండెను. మఱునాడే తీవ్రమైన వర్తమానము భర్త పంపిన సేవకునివలన సంగతి యెఱింగి "వచ్చుచున్నాను. ఇంకొక పూట తమ్ముని బ్రతుకచూచి వచ్చెదన,, ని బలికెను. "వెంటనే రాలేదు గనుక నిది రెండవ వర్తమానము. ఇప్పుడు రాని యెడల నింకనెన్నడును నాయింటికి రాగూడద,, ని కఠినముగా వర్తమానము చేసెను. ఎంతపగ సాధించుచున్నవాడు భర్తకు నాగ్రహము వచ్చినది గనుక నింకనేమైనసరే వెంటనే బయలుదేర నిశ్చయించినది. ఇంతలో వైద్యుడు వచ్చి సంగతి వినెను. ఈ యొక్కదినము నేను చెంతనే యుండవలెను. కావున నేను వెళ్లుటకు వల్లలేద 'ని వైద్యుడు పలికెను యేమైనసరే యుని తమ్ముని రక్షించుటయే యుత్తమమని తో

చెను. జయగోపాలుఁ డగ్నిత్రొక్కినకోతియై యింట నుండెను. దూర గ్రామమునందున్న కాళీప్రసన్నబాబు భూములన్నియు శ్రీరామపుర భూములను మేడయు జయగోపాలునిపేర దొరతనమువారి లెక్కలలో వ్రాయఁబడినట్లు పట్టాములో దెలిసెను. నీలమణికి, బ్రతికినను తలదాఁచుకొనుటకయినఁ గొంప లేదు. ఆస్తియంతయు జయగోపాలుని వశమై వారిపేర లెక్కలలో వ్రాయఁబడియుండె. డిప్యూటికలెక్టరుగారి భార్యాసహాయము చేయ నిశ్చయించినది. రాచకీయ వ్యాపారములోఁ దానెట్లు ప్రవేశింపఁగలనాయని పాపమా నీలమణి తల్లడిల్ల సాగెను. ఏమి చేయఁగలను? తాను తమ్ముని రక్షించుట న్యాయమైనపని యని నమ్మకము కలిగిన నారీమణి యగుటచే దానక్కడ నున్నపుడే యక్రమమైన యీ రాచకార్యము న్యాయమార్గమెట్లు ద్రొక్కింతునో యని చింతిల్లుచుండెను. తుదకు మఱునాడు కలెక్టరుగారి భార్యకడ కేగి వృత్తాంతమంతయు నివేదించెను. ఆయుద్యోగీయుని భార్యయు జయగోపాలబాబు చర్యకాశ్చర్యపడి శశికళాస్థితికి వగచి నీలమణికి గలిగిన యన్యాయమునకు విచారపడి, తానదివఱకు భర్తతో రాచకార్యవిషయములఁగూర్చి ప్రసంగింపనిదయ్యు సాహసించి భర్తతో సర్వము నివేదించి న్యాయము చేయుఁడని కోరెను.

ఆకలెక్టరు పదవియందున్న తారిణీబాబుగారు భార్య నివేదించిన యంశమునుఁ గూర్చి యోచించి చిరాకుపడి "శశికళ పరువుగల కుటుంబములోని దయ్యు నిల్లుభర్తపై నభియోగమునకు సిద్ధపడుట యాశ్చర్యముగానున్నద"ని పలికి యంతతో నూరకొనక తక్షణమే జయగోపాలబాబునకు నుత్తరము వ్రాసి యందులో "నీభార్యను వెంటనే యింటికిఁ గొనిపొమ్మ"ని వ్రాసెను. జయగోపాలునకు తారిణీబాబునకు ప్రాణస్నేహము. తారిణీబాబు వ్రాసిన లేఖనందుకొని జయగోపాలుఁ డాగ్రహించి యొక పడవనుఁ గుదుర్చుకొని భార్యకడకేగి శశికళను నీలమణిని శ్రీరామపురమునకు గొనివచ్చెను. తానుజేసిన మోసము బయలుపడెననియు,

భార్య తమ్మునిపక్షమూనియున్నదనియు జయగోపాల బాబునకు సందేహము కలుగకపోలేదు-

తమ్మునిపక్షము శిక్షకు నహించుటలో న్యాయమున్నదని జయగోపాలుఁడు తలఁపకపోలేదు. ఈభార్యాభర్తలకు రెండవసారి వియోగదశ వచ్చి తిరిగికలుసుకొనిరి. భార్యయవలంబించినపక్షము న్యాయమయినదని యొప్పుకొనినవాఁడయ్యు తనకువ్యతిరేకముగాఁ దిరిగినదాఁటచేత నీసారి వారియుభయులకును మనసులలో నాగ్రహముఁ బుట్టియున్నది కావున నీసారి నిష్కల్మషముగా సంసారమునడుచుట లేదు- భర్త్రు సంరక్షణాయుంబు శిక్షకు నిర్లిప్తతగానుండి భార్యయై భర్తకుజేయవలసినంత సంరక్షణ సేయుచుండుటలో లోపమేమియు లేదు- తమ్మునిపక్షమూనినదని తప్ప నితరాంశములయందు భార్యయందు లోపము లేదని యూహించును ఎట్లుగును- కంటిగతప్రాణుఁడై నీలమణి తిరిగి నిరామయుఁడగుటకు జయగోపాలుఁడు సంతసపడకపోలేదు- ఆహా! ధనాశ యెంతపని చేయుచున్నది? అతి మొక్కటి మనసులోఁ జేరినయెడల నుండెడుపాలలో నొక్క యుప్పురాయిపడి విరిగిపోయినట్లు సుగుణసంపద యంతయుఁ జెడిపోవును గదా- నీలమణి తన మేనల్లుండ్రను, మేనగోడండ్రను గలిసి యానుకొనుచు సంతోషములో నుండెనేగాని తనయాస్తికి సంభవించిన భంగపాటునుఁగూర్చి యిసుమంతయు నెఱుంగఁడయ్యె-

ఎనిమిదవ పరిచ్ఛేదము



తారిణీ బాబునకు స్థానచలనము కలిగి దేవీప్రసన్నబాబు కలెక్టరుగా నియమింపఁబడెనని ప్రచురమయ్యెను, తారిణీబాబు బదలాయింపఁబ [illegible]గానే జయగోపాలబాబు దిగులొందనారంభించెను. తానుజే

సినపని యెచ్చటవెల్లడియగునోయనియు క్రొత్తగావచ్చిన కలెక్టరుమో సమెఱింగి తిరిగినీలమణిపేర లెక్కలలో వ్రాయునేమోయనియు భయ పడుచుండెను. ఆస్తిపోయినమాట యటుండ తాను లంచమిచ్చి వెనుక టి కాగితములాయా యుద్యోగియులచే దిద్దించిన యంశము వెల్లడి య య్యెనేనిఁ దననడతకు భంగముకలిగి కారాగృహవాసము ప్రాప్తించునే మోయని విచారించుచుండెను. జయగోపాలుఁడెంత యన్యాయము చే సినను ప్రజలలో నెవ్వఁడును ఆయన్యాయమునుఁగూర్చి యధికారులకుఁ దెల్పసాహసింపఁడని జయగోపాలునకు నమ్మకముకలదు. క్రొత్తగా వచ్చి న కలెక్టరు శశికళకుఁ దల్లివైపు బంధువుఁడు. శశికళపదియేండ్ల యీడు గలకన్యయైయున్నపుడొకసారి తనబంధువురాలయిన విభావతినిఁ జూచు టకువచ్చెను. బంధుత్వము తెలిసికొని వరసకు "అన్న,, యగుటచేనెంతో ప్రేమతో "అన్నయ్యా,, యని శశికళ దేవీప్రసన్నబాబునుఁ బిలుచుచుం డెను- ఆతఁడును మిక్కిలిప్రేమతో శశికళనునాదరించుచు బదిదినము లుండెను- మఱికొంతకాలమునకు శశికళకు వివాహమై సంతానవతియై నతరువాత దేవీప్రసన్నబాబు కలెక్టరుపదవికె వచ్చెనని తల్లియగు విభా వతిపేర వచ్చినజాబును శశికళయుఁజూచి చిన్నతనమందుఁదన్ను నాదరిం చినవాఁడనియెఱిఁగెను- ఈబంధుత్వము జయగోపాలబాబు కించిత్తు నె ఱుంగఁడు- తనబంధువుఁడేయాభాగమునకుకలెక్టరుగావచ్చెనని శశికళయె ఱింగి యింకఁదనతమ్మునకు న్యాయము కలుగునని గంపెడాసతో నువ్వి ళ్లూరుచుండెను. ఈబంధుత్వము భర్తకుఁదెల్పలేదు-

శశికళ సాహసికురాలనియు' తమ్మునిపక్షమూనియుండుటచే దేవీప్ర సన్నబాబునకు భార్యాధారమునఁజెప్పింపక పోదనియు, అందుచేఁ దనకవ మానము రాఁగలదనియు వేయివిధముల యోచించుచుండెను- ధనాశక లిగినతరువాత నెంతదారుణకార్యములనైనఁ జేయసాహసము కలిగించు ను- నీలమణినిఁజంపినయెడల నింకఁదనభార్య తనకు వ్యతిరేకముగా బని

సేయదని నిశ్చయించెను- కానియాప్రయత్నము నెగ్గునను నాసమాత్రము జయగోపాలబాబునకు లేదు- తారుణీబాబు వ్రాసిన జాబుపైని పట్టణమునుండి తన్నును తనసోదరుని తీసుకొనివచ్చి నప్పటినుండి తనకుఁగాని తనసోదరునకుగాని మరణము తనభర్తచేతిలో నున్నదని శశికళనమ్మెను- శశికళ ధైర్యమేమోగాని యాజంతు కొంతయైనను లేనట్టు చరియించును నాఁడుపిల్లి తనపిల్లలను గ్రద్దహరింపకుండ వేయిగన్నులఁజూచునట్లు శశికళతమ్మునిఁ గనిపెట్టుచుండెను- అందుచే నర్ధరాత్రమునందయిన జయగోపాలుఁడు నీలమణినిఁ గడతేర్ప లేకపోయెను- శశికళ నిద్రమాననదనే నమ్మవచ్చును. ఈమెకు నిద్రాదేవి లొంగినట్లుతోఁచుచున్నది. భర్త విహారార్థము వెడలునపుడు నిద్రించును- జయగోపాలుఁ డింటికిరాకమునుపే మేలుకొనును- ఆహా! తమ్ముని నిమిత్తమాయిల్లాలెంత శ్రమపడుచున్నది! ఒకనాఁడు మధ్యాహ్నము జయగోపాలుఁ డునిద్రించిలేచి భార్యయందిచ్చవిడియము నమలుచు సల్లాపముగా నీక్రింది ప్రసంగము గావించెను-

"పాపము నీకుమరణము దాపైనది,,

"(దిగులుపడి) ఈజ్యోతిషమెప్పుడు నేర్చితిరి?

"నాకుఁదెలియును. నీకునాచేతిలోనే మరణము?

"ఆహా! ఎంతధన్యురాలను! దైవమగు భర్త యీపాడు శరీరము విడుదలసేయునపుడు సంతోషింపని సతియుండునా?

"అప్పుడునీతమ్ముని గతియేమి?

"నాపిల్లలకేమిగతియో నాతమ్మునికిఁగూడనదియేగతి. అందఱకుమీరేదిక్కు?

"నన్ను నీతమ్ముని నాచేతిలో విడిచెదవా?

"విడుతును?

"నీవుఁజంపవే? ఎట్లు విడుతువు?

"నాహృదయము మీలోఁ జేరును! అప్పుడు నాతమ్మునికేమి భయము?
ఉక్తిగా సల్లాపము ముగిసినతరువాత విహారార్థము జయగోపా
లుఁ డేగెను. శశికళ యీసల్లాపము వినోదార్థముగా నెంచక తన్ను జావు
టకే నిశ్చయించుకొనెనని తలంచెను. మత్సరగ్రస్తుఁ డగుటచేఁ దనమర
ణానంతరము నీలమణినిగూడ సంతసమొందింపక పోఁడని నిశ్చయించెను.
కావున నీకార్యము మిగులకమునుపే నీలమణిని దేవీప్రసన్నబాబునకై న
శము చేసిన యుక్తముగనుండునని భావించెను. ఈనష్టదినములింత యుల
జడితో గడుపుచున్నను సమయము తట్టమగునపుడెల్ల భర్తకు నానావా
క్యములతో హితబోధ సేయుచున్నపుడు భార్య పలికినదానికి సమాధాన
ములకలేక తరువాత వెనుకటి మత్సరము దయింప నీలమణిపై నసూయా
గ్రస్తుఁడగుచుండెను. తనస్నేహితుని కడకుఁబోయి క్రొత్తగావచ్చిన యు
ద్యోగియులిచ్చేదన కెట్టిచిక్కు గలుగునో దానినిఁ దప్పించుకొను మార్గ
మేదియో యోచించుకొనుచుండెను, జయగోపాలునకు యోచనతోను
శశికళకు మనోవ్యథతోను కొన్నిదినములు గడచెనుగాని, భార్యనుచం
పవలయునన్న యుద్దేశము గలిగినను దూరమాలోచించి వెంటనే యాపని ని
ర్వహింపక యూరకుండెను. దేవీప్రసన్నబాబు శ్రీరామపురములో బస
చేయుచున్న దినము పూర్ణమాయెనని తెలిసి శశికళ మతియింత చింతింపఁజొ
చ్చెను. దైవమే శరణమని నమ్మి కాలముగడుపుచుండెను.

తొమ్మిదవ ప్రకరణము.



జయగోపాలబాబు తనమిత్రుని యింటంజరుగు నొకశుభకార్య
మునకై యాహ్వానము రాఁగా మిత్రుఁడున్న యూరునకుఁబోయె. భార్య
తోఁ దానెప్పటికేగునో చెప్పక పరిచారకునితో మాత్రము చెప్పిపోయె.

ను. శశికళ తనకుసంభవించిన యీచిక్కునకేమి చేయుటకును దోఁపకు న్నది. కర్తవ్య మూహింపలేక పాపమాశశికళ తాను మరణమొంది సీల మతోఁ జీవించియుండిన నెంతో బాగుగా నుండియుండునని తలంచు కొ నియుండెను. ఒకనాఁటిరాత్రి తనసోదరుఁడు తనబిడ్డలు నిద్రించినతరువా త తనస్థితి జ్ఞప్తికిరాఁగా నెంతో యోచించుచు నెంతకును నిద్రపోలేదు. కోడి కూతవేళ నిద్రపట్టుటచే మఱునాఁడు సరియైన వేళకు లేవలేదు. నాఁడుకొం చము వాపెక్కెను. కన్నులెఱ్ఱబాఱియున్నవి. నీరసముగానుండెను. ముఖమునందు వికాసము లేదు. దొడ్డిలోనియరుగుపైఁ గూర్చుండి దంతధా వనము చేసికొనుచుండ నొకపరిజనుఁడువచ్చి వీధి తలుపు కొక యచ్చు కాకితమంటింపఁబడియున్నదని చెప్పెను. దానిని దడిపి జాగ్రత్తగానూడ దీసి తెమ్మని వాని కాజ్ఞాపింప వాఁడట్లొనరించెను. అదిహూణభాషలో నున్న యొకప్రకటన. శశికళ హూణభాషలో పరిచయమేదియు నియలేదు. కాని యిప్పటి ప్రవేశ మూఁడవతరగతిలోఁ జదువుచున్న మనబాలురకుండునంతటి హూణభాషాపరిచయము మాత్రమెకలదు. ఆమె యాప్రకటనఁ జదువుకొనెను. అందలిసారాంశ మేమనఁగా:— పదిలక్షలరూపాయిల విలువకమించిన రెండుగ్రామములు, మూఁడుదివ్యసౌధములు, కొంతనగదు, నాలుగుగుఱ్ఱములుబండ్లు, ఒకపనుగులాటరీ వేయఁబడుననియు, చీటికి రు 100లువిలువయనియు, లాటరీ నిఁగలుపున్నియదినము నాఁటికి మూఁడుదినములుండెననియు తెలియుచున్నది. ఆప్రకటనమీఁద నొకప్రక్కను సిరాతో “దీనిచీటులమ్మువాఁడు శ్రీరామపుర పాంథశాలలో నాఁడుపదిగంటల వఱకుమాత్రముండుననియుఁ గొనఁదలఁచువారుకొనవచ్చుననియు వ్రాయబడియున్నది. శశికళ యాప్రకటన చదువునపుడు “లాటరీ” యనుమాటలు వినంబడుటచేఁ బతి యనుఁడు, “పురములోనిఁ గొందఱు సంఘములుగాఁజేరి తలకొకపది యైదువందలున సొమ్ముపూఁడిచి పదిలక్షలుకొన్నారు”నివిన్నవించెను శశికళ చప్పుచప్పున ముఖమార్జనఁజేసి యప్పుముకేఁగి బొట్టుధ

రించి తనగదిలోనికి నేగి యొకసోఫాపై గూర్చుండి యిట్లు యోచింపఁదొడఁగెను. "నాతమ్ముని పేరుతో నొకచీటికొందునా? తల్లిదండ్రులయాస్తినిఁ బొందుటకే మరదృష్టవంతుఁడగు వీనికీయాస్తి వచ్చునా? ఇదివట్టిభ్రమ. నూరు రూపాయి లెందుకు నిష్కారణము వ్యయపఱుప వలెను? నామనోవ్యధనుఁగాంచి దైవము వానియందుండి యీవార్త నా చెవిని వేసెనేమో. ఏమో వానియదృష్ట మెట్లున్నదో, వరేంద్రసేనుగారిట్లే లాటరీవలనమహాధనికుఁ డయ్యెగదా. కావున నొకచీటికొనెదను. దైవానుగ్రహము గలిగి లాటరీ మానీలమణిపేర గెలిచెనా నాభర్తకును నాకు నింక వివాదములుండవు. నాభర్తపేర చీటికొందునా? ఒకవేళ గెలిచినచో నాయనయాస్తినీలమణికిచ్చునా? గెలిచితిమన్న సంతోషముచే వానితండ్రియాస్తివానికిచ్చునేమో. ఈ యిద్దఱిలో నెవ్వరదృష్ట వంతులో, పోనీ యిద్దఱపేర చెఱియొక చీటి కొనినచో బాగుగనుండును. అట్లే చేసెదననీ యోచించి పరిజనునిఁ బిలిచి పాంథశాలలోఁ జీట్లమ్ము వానికడకేగి రెండుచీట్లుకొనుమని రు 200 లు ఇచ్చి యొకకాగితముపై చీటీలలోనుండవలసిన పేర్లనువ్రాసియిచ్చెను. అప్పటికి 9 న్నర గంటలయినది. పరిజనుఁడు సత్వరతముగాఁబోయి రెండు చీట్లనుని వేఁడగా సొమ్ముఁగైకొని చీట్లలో పేర్లువ్రాసి చించియిచ్చెను. వాఁడును వెంటనేవచ్చి యాచీట్లు శశికళకీయగా నామె దాచెను. రెండు దినములవఱకు నీమెయెంతోఁ బరితాప మొందుచుండెను. ఒకజీటియైన గెలిచినయెడలఁ దనమనోవ్యధ దీఱునని పుట్టెడాసపడియుండెను. ఇంక రేపు చీట్లు పట్టణమున గలిపెదరనఁగా, నీలమణి తెలతెల వారుచుండఁగా లేచి జీజీ యని యేడ్వఁదొణంగెను. శశికళ లేచి "యేమిబాబూ. భయములేదు నేనిక్కడనేయుంటిని. ఎందుకమ్మా యేడ్చెదవు. ఏడవకమ్మ" నిదగ్గఱగాఁదీసెను. నీలమణి "జీజీ. పొడుగైనరెండుదంతముల గల పెద్దయేనుఁగుమీఁద చక్కని తెల్లని జలతారుబట్టలు వేసి దానిమీఁద బంగారపు హౌదావేసి యందులో నన్నుఁ గూర్చుండఁబెట్టి

యూరేగించినారు. ఇప్పుడులేదేమి: ఆయేనుఁగేది,, యనియడిగెను.
శశికళ— "నాయనా! ఎప్పుడెక్కినావు?
నీలమణి—"ఇప్పుడే,, ఈలాగునవచ్చినది.,,
శశికళ— తండ్రీ. నీవుకలగంటివి. అదనిజముయేనుఁగుకాదు. మనము కొనుక్కొందములే.,,

"ఏనికల శుభసూచకముగానున్నది. లాటరీగెల్చునేమో దైవము వానియందున్నాఁడు,, అనిమనసులోఁ దలంచి వానినితనతో పూవ్వులతోటలోనికిఁ దీసికొనివచ్చెను. నీలమణి "జీజీ. ఈపువ్వులేయొకదండగాఁగ్రుచ్చినామెడలోవేసినారు,,నిచెప్పెను. సోదరిసంతసించి వీనికెంతోయదృష్టముపట్టనున్నదనినిశ్చయించికొనెను. మఱియొకగంటకు జయగోపాలబాబువచ్చెను. మధ్యాహ్నము విడియము సమలుచున్నపుడు నీలమణిస్వప్న వృత్తాంతము వినిపించెను.

జయ—వానినొక పందినెక్కమన లేకపోయితివా?
శశి—దేవా? మీరట్లు బాలునిపైనసూయఁ జూపఁదగునా! వానియదృష్టమెట్లున్నదో. ఏనుగునేయెక్కునేమో;
జయ—సందేహమేమి? దానికేమిలోపము?
శశి—మంచికల. తెల్లవారుచుండఁగా వచ్చినది కావునత్వరలోనే వానికి (మేలు కలుగునని తోఁచును
జయ—నమ్మియుండుము.

ఇట్లుమాట్లాడుచున్న సమయములో వీధిగుమ్మములో "జయగోపాలబాబుగారూ,, అనిరెండుకేకలు వినిపించినవి. "ఎవ్వరువార,,ని జయగోపాలుఁడు వడివడిగా వీధిగుమ్మములోనికి వచ్చెనుగాని మెడలోడవాలుబిళ్ళగలిగిన బంట్రోతును గాంచగాఁనే వానిప్రాణములెగిరిపోయినవి మొగముపై కత్తివేసిననెత్తురు లేనట్లు తెల్లఁబడెను. కాళ్లువణకనారంభించెను "మహారాజ్ హుకుమ్,, అనినిభటుఁడొక పెద్దయుత్తరమిచ్చెను. పైపేరు చూచి కలెక్టరు వారియొద్దనుండి వచ్చినట్లుగ్రహించి చేయ్యివణకుచుండఁ

గా నొంటిప్రాణముతో పైకాకితముచించి లోనను న్న యుత్తరము వెలికి దీసికనులుమిర్మిల్లు గొలుప నెట్టకేలకుఁ జదివి ధైర్యము తెచ్చుకొని సరే యని చెప్పి భటుని. పంపివేసి లోనికివచ్చి పరిజనుని బిలిచి "రేపు తెల్లవారుసరికి గుఱ్ఱపుబండి సిద్ధము చేయుమని గుఱ్ఱపువానితోఁ జెప్పుచుండెను [illegible] టి రాత్రి శయనించునప్పుడు శశికళ భర్తతో "ఏమి[illegible] ముసకుఁ బోవుచుంటిరో ఎడబాపు సకల వార్తలు లేమి మీరు చెప్పుడు [illegible] నిని మిషములు యుగప్రాయములై యుండును. తిరిగి యెన్న[illegible]ము దుర"ని పలికెను. జయగోపాలుఁ డేకళనుండెనోగాని [illegible] కార్యములఁ గాంచుటకుఁ గాను. రేపు పదిగంటలకు పట్టణములో గొప్ప లాటరీ జరుగును. దానికి ముప్పదిమంది సభికులనిర్ణయించిరి. అందులో నేనొకఁడను. పెద్దకలెక్టరు గారగ్రాసనాధిపతులు,, ని చెప్పెను. ఆలాటరీలో మీరొకచీటిని గొంటిరా? యని శశికళ యడిగెను.

జయగోపాలుఁడు— లేదు. నీతమ్ముని పేర నొకచీటి కొనక పోతినా? అదృష్టవంతుఁడేమో.

శశి— వానికంతయదృష్టముపట్టునా? మీరింతవఱకు దీనిఁగూర్చి యెఱుఁగరా; ఎఱిగియిష్టములేక చీటిఁగొనలేదా:

జయ— ఎఱుఁగుదును. కానివానియందంత నమ్మకములేక కొనలేదు.

శశి— గొనిమాదిరి తెలియునుకాని యూఱకున్న నెట్లు తెలియగలదు.

జయ— నిజమేకాని యిష్టపడుమించినదానికి వగపేల?

ఇటులుమాటలాడుకొని నిదురించిరి. మఱునాఁడు తెల్లవారగానే గుఱ్ఱపుబండి యెక్కి పట్టణమునకుఁ బోయెను. పదిగంటలవేళ కాకమునువే యీ లాటరీకలుప నిర్ణయించిన మైదానముపై వేయబడిన బహువిశాలమగు పందిటిలో వేలకొలఁది జనులు నిండియుండిరి. ఆపందిటిలో నొకసర్వజన గోచరానుకూలస్థలమందెత్తుగా నొక వేదిక నిర్మింపఁబడి దాని పైముప్పది కుర్చీలు వేయబడియున్నవి. మధ్యనున్న పెద్దకుర్చీకి నెదురుగా

నొకయంత్రమునున్నబడియున్నది. పదిగంటలగు నరికి పెద్ద కలెక్టరుగారు డిప్యూటీ కలెక్టరు దేవీప్రసన్న బాబుగారును దయచేసిరి. జయగోపాలుఁ డొకవిమర్శకుఁడగుటచే నాతఁడును పైకెక్కి-కూర్చుండెను. చీట్లుసరిచూచి యీయంత్రములోఁబోసిరి. లాటరీవేయబడు సాధనములపట్టములును, నాలుగు గుఱ్ఱములును, బండును. ఏనుఁగయు, నీసభాస్థలికి వెనుకనిలచి యున్నవి. నగదుసొమ్ము జాలీసంచులలోఁ బోయఁబడి సంచులకుప్పవేదిక పైయంత్రమునగ్గఱ నుంచఁబడినది. రెండుగంటల కాలమగునరికి కలెక్టరుగారు హూంకభాషతో లాటరీకలుపఁబడునని చెప్పెను. పెద్దగంట చప్పుడుచేయఁబడినది యంత్రము త్రిప్పనారంభించిరి. నెంబరుపేర్లు వచ్చినవికాని యం దెవ్వరును గెలువలేదు. 101 పేరు జయగోపాల బాబు శ్రీరామపురమని వచ్చినదికాని లాటరీగెలువలేదు. మఱి 98 చీట్లు వచ్చినవికాని వారి కాశా భంగమైనది. 200 చీటి సోదరి శశికళ వశములోనున్న (మైనరు) బాలుఁడు నీలమణి శ్రీరామ పురమని పేరువచ్చినది. లాటరీ గెలుపుచీటి వచ్చినది. దొరగారు గంట మ్రోగించిరి. జనులందఱుగొల్లుమని చెవులుచిల్లులుపడునట్లు చప్పట్లుగొట్టిరి. ఏనుగు తనకింక నధిపతి యేర్పడెనని కాబోలు ఘీంకరించెను. గుఱ్ఱములు గెలుపున కానందించునట్లుసకిలించెను. ఒక్కయరగంటకు గందరగోళముకొంతతగ్గెను. సభవారి సందడిని చల్లార్చుటకు రక్షకభటులును, వారియధిపతులును ఎంతో శ్రమపడిరి. కొంతసేపటికి సభాస్థలములో సందడిశాంతింపగాఁ గలెక్టరు వారులేచి యీ బాలునెవ్వరయినా నెఱుగుదురా? యనియడిగిరి. జయగోపాలుఁడు లేచి "ఆ బాలుఁడు నాభావమరిది. శ్రీరామపురములోనుండెన" ని విన్నవించెను.

కలె:—ఆబాలుని తండ్రిపేరేమి?

జయ:—కాళీప్రసన్న బాబు.

కలె:—ఓహో! నేనాయన నెఱుఁగుదును. ఆయనకు గొప్పయాస్తియుం

డవలెను. జాగ్రత్తగా నున్నదా?

జయ:— ఇంచుమించుగా నంతయుఁబోయినది.

కలె:—ఏమయినది. ఇప్పుడాభూమి యెవ్వరివశములో నున్నవి.

జయ:— (వడకుచు) నావశములో నున్నవి.

కలె:—నీవశములోనుండఁగా నెట్లుపోయినవి?

జయ:—హక్కునాదైనది. దానికి కాళీప్రసన్నబాబుగారి వీలుకొంత యాధారము.

కలె:—దేవీప్రసన్న బాబుగారూ? గొప్పయాస్తిగనుక రాజకుమారరక్షణాసంఘము వారి యాధీనములోనుంచి బాలునకు వయసు వచ్చువఱకు గాపాడవలయును ఈసొమ్ము ధనాగారమునకుఁ బంపుము జయగోపాలబాబుగారి నిపుడువిడువక మీతోనుంచుకొని రేపటిదినమున శ్రీరామపురమేగి యాబాలుని నేనుగుపైఁ గూర్చుండఁబెట్టి యుత్సవముతో రప్పింపుము. ఆబాలుని దివ్యభవనములలో నొకదాని యందుఁ బ్రవేశపెట్టుఁడు. దానిని నేఁడే బాగుచేయించి యలంకారము సేయింప జనపదాధికారికి వర్తమానము చేయుఁడు. ఈయుత్సవమునకు వేయిరూపాయిలు వ్యయపఱుపననుమతించితిని. కాళీప్రసన్న బాబుగారి యాస్తి జయగోపాలున కెట్లు వచ్చినదో కనుంగొని యందు మోసమున్నయెడల విచారణచేసి మీ యభిప్రాయముతో నాకు జాబువ్రాయుఁడు"

దేవీప్రసన్న బాబు చిత్తమనెను. రక్షకభటసహాయముచే నగదులో రు 1000 గాక మిగిలినది ధనాగారమునకుఁ బంపఁబడెను. ఆరాత్రియే యొకసౌధమును శృంగారింపదొరకొనిరి. నీలమణికిగలిగిన యదృష్టమునకు జనులువింగుల్వఁగొనియాడిరి. ఈచర్యనుగాంచి తారభర్త పరుగుపరుగున శ్రీరామపురముచేరి భార్యతోఁజెప్పెను. తార యతిత్వరితముగా శశికళనుగాంచి మీతమ్ముఁడు లాటరీగెలిచినాడట యనిచెప్పెను. ఆ

వార్త చెవినిఁబడఁగానే చేతిలోని గ్రంథమువిడిచి కొంతసేపటివఱకు లో నగలిగిన సంతోషముచేఁ గొంతయైనఁ బైటకుఁ దెలుప లేనంతవఱకు నిశ్చేష్టయై చిత్తరువులోనిబొమ్మవలె అప్పవాలకయుండి మఱికొంత సేపటికి నూపిరివిడిచి చేరువనున్న నీలమణిని గౌగలించి కన్నులనీరు పెట్టుకొనెను.

తార:—శశికళా! నీశాంతము నీనేర్పు. నీతమ్ముని బెంచినమార్గము వేయినోళ్లఁబొగడఁదగినది.

శశి:—తారా! నాఁడునీవు చెప్పినప్పటినుండియు నాతమ్మునిఁబెంచుటలో నెంతయుపకీర్తి పడితినోయని చింతించితిని.

తార:—నీవుగనుక నిట్లుభరించితివి కాని మఱియెవ్వరితరమూకాదు. నీభర్తదారుణము చేసినను నీతమ్మునిఁగాపాడితివి. నీలమణి లాటరీ గెలుచుట నీసతీత్వము నీన్యాయవర్తనము నీశాంతముచూచి భగవంతుఁడు నీయందనుగ్రహించుటచేతనే జరిగినదిగాని కేవలమాత్రని సుకృతముకాదు.

శశి:—నాభర్తగారిపేర నొకచీటివేసితిని.

తార:—అదిపోయినదట. ఆయనగెలిచినచో నీకుమఱింత దుఃఖము వచ్చియుండును.

శశి:—ఏమీవెఱ్ఱితారా? నాభర్తగెలిచిన నాకెంతో సంతోషమే. ఆయనయుప్పొంగిపోవును. ఆయనయెఱుఁగకుండ చీటివేసినపుడాయనగెలచిరేని దత్సంతోషములో నాతండ్రియాస్తి నాతమ్మున కిచ్చి నామీఁదనెంతో ప్రేమ చూపకుండురా?

తార:—ఇప్పుడయిననేమి. నీతమ్మునికిగొప్పయాస్తిసంపాదించితివి. నీభర్తకు నీతండ్రియాస్తిదక్కినది. ఏమయినను నీవుగొప్ప యిల్లాలవు. మగఁడన్నివిధముల నీయందన్యాయతఁజూపినను శాంతముతో న్యాయమని నీవుచేపట్టిన కార్యము నిగ్రహించితివి. ఆస్తిని దొరతనము నా

రే బాలునకు యుక్తవయసు వచ్చువఱకు బాలింతురట.

శశి:—ఇంక నాభారము తీరినది.

ఇటుల మాటలాడి తారవెడలిపోయెను. శశికళ కారాత్రి నిద్ర పట్టలేదు.

పదవ ప్రకరణము.



సాధారణముగా రాత్రి నాలుగుజాములయినను శశికళకు నది సత్యముకాదనుకొనునంతటి యాతురతకలిగెను. కోడికూతవినఁబడెను. వెంటనే దంతధావనముచేసి పరిజనులలేపి తనసౌధ మలంకరింప నియమించెను. తనపిల్లలను నీలమణిని స్నానములుచేయించి త్వరితముగాఁ దలలనారఁజెట్టి యుచితరీతివారి నందరి నలంకరించెను. నీలమణిలాటరీ గెలిచినవార్త రాత్రియే గ్రామమంతకుఁ దెలిసినదిగనుక నూరిలోనివారుకాకులుకూయ దొడఁగొన్నదిమొదలు శశికళమేడకువచ్చి యెవ్వరికిఁదోఁచిన రీతిని వారు గృహాలంకారమునకుఁ దోడ్పడుటచే నెవ్వరుపరిజనులో నెవ్వరితరులోఁ బోల్పశక్యము కాకుండెను. ఇంతలోఁ బట్టణమునుండి బయలుదేఱినవారిలోఁ గొందఱు హుటాహుటినడకల శ్రీరామపురమునుఁ జేరి కలెక్టరుగారు వచ్చుచున్నారని తెలిపిరి. పౌరులెల్ల కాళీప్రసన్న బాబుగారిపై దమకుండు ప్రేమాతిశయము వెల్లడి యగునట్లు, ప్రతిమనుష్యుఁడును తానే లాటరీ గెలిచినంత సంతసముఁబొందుచుఁ దమగృహంబులఁ దగినరీతి నలంకరించుటయేకాక గ్రామమును వీధులను జెండాలతోను తోరణములతోను కనులపండువుగా నలంకరింపదొడఁగిరి. జయగోపాలుఁడు నీలమణియాస్తి నపహరించిన విధము నేఁడు బయటపడి ఆయనకుఁ జిక్కులుగలుగఁబోవుచున్నది కావున శశికళ దానికిఁ జింతించు

నో తమ్మునకు మేలుకలిగినది కావున సంతసించునో చూడవలసియు
న్నదని పౌరులుతలంచిరి. కొందఱు జయగోపాలునకుఁ గారాగృహవాస
ముతప్పదనిరి. శశికళతప్పించునని కొందఱెంచిరి? వాదప్రతివాదములు జ
రుగుచుండెను. పదిగంటలగుసరికి ముందుగా గొందరు రక్షకభటులును
వారి యధిపతియు వచ్చిరి వారివెనుక వందలకొలది, జనులు వచ్చుచుం
డిరి. గుఱ్ఱపుబండ్లలో నుద్యోగీయులు కూరిచుండి వచ్చుచుండిరి. ఒ
కబండిలో జయగోపాలుఁడును అతనిసోదరుఁడునుఁ గూర్చుండిరి. లాటు
రీకలుపురాఁడు జయగోపాలుని సోదరుఁడువచ్చి కలెక్టరుగారు తనసోద
రునివడిగిన ప్రశ్నలఁబట్టి యాతని కేమియపాయము వాటిల్లునో యని
యప్పగారిని విడువలేకవచ్చుచుండెను. వీరివెనుక ఏనుగుశృంగారము
గా నలంకరింపఁబడివచ్చుచుండెను. దంతములకు బంగారుతొడవు లమ
ర్చిరి. ఏనుగుపైఁబెద్దగంటలు రెండు చెవియొక్కప్రక్క మ్రోగునట్లు వేసి
రి. మెడలో పెద్దపెద్ద మువ్వలపేరు వేయబఁడినది. ముఖమునకుఁ బట్టా
భిషేకచిహ్నము వేయఁబడియున్నది. అందముగా బుటేదారు పనిచేయ
బడిన సిలకౌశేయాపస్తరణము వేయఁబడినది. అప్పుబట్ట పయిని వెండి
హౌదా వేయఁబడి యున్నది. ముందు మెడపైఁ జక్కని దుస్తుధరించుకొ
నిన మావటివాఁడు కుడిచేతులో నంకుశముధరించికూర్చుని యుండెను.
హౌదాలో నొకఁడు చక్కగా నలంకరించుకొని తెల్లని పట్టుగొడుగు విప్పి
పట్టుకొని యుండెను. హౌదాలోనెవ్వరునుఁ గూర్చుండలేదు. ఆయేనుఁ
గు వెనుక పెక్కుమంది గుఱ్ఱపుబండ్లతో వచ్చుచుండిరి. వీరెల్లరు రాకపో
రని శశికళగ్రహించి తానెంతతొందర కార్యములోనున్నను రెండుమూ
గు వేల జనమునకుఁ దగినభోజన సన్నాహము చేయించెను. ఇంతమంది
జనమా చిన్నయూరునకెన్నఁడు రాకపోవుటచే, నాయూరెక్కడ చూచి
నను జనులచే నిండియుండి యిసుకజల్లిన క్రిందరాలకుండు నట్లుండెను. ర
క్షకభటులుసహాయమున దేవీప్రసన్నబాబువారి ముఖ్యపద్వారమును

నీలమణియున్న గృహములో ప్రవేశించిరి. వారికదివఱకే యమర్పఁబడియున్న యాసనములపై గూర్చుండిరి. జయగోపాలునిఁజూచి నీలమణిని దీసుకొనిరమ్మని పంపెను. ఆయనలోనికిఁజని భార్యనుఁగాంచి యేదియో చెప్పబోయి నోటమాటరాక యెట్టకేలకామె కుడిచేతిని తనకుడిచేతితో దీసి ప్రేమపూర్వకముగా నాడించి చెంతనిలచియున్న నీలమణినెత్తుకొనఁబోయెను. వాఁడుదొరకక సోదరి రెండవప్రక్కకుఁబోయెను. "నీయేనుగు గుఱ్ఱములువచ్చినవి చూపించెదను రమ్మ" ని నీలమణికుడిచేతినిఁ బట్టెను. తరువాత "వెళ్ళుతమ్ముఁడా" యనిచెప్పగా జయగోపాలునివెంట వచ్చెను. సభామధ్యమునకు బాలుఁడురాఁగానే సభవారందరు నిలిచిరి. బాలుఁడువారినిఁజూచి యెవ్వరుచూపకుండ కోరకుండ. కాళీగామధ్యను వేయఁబడిన యాసనమెక్కి కూర్చుండెను. అందఱును సంతోషపూర్వకకరతాళములుగావింప వీధిలోనుంచఁబడిన బాన్ వాద్యముమ్రోఁగనారంభించెను. అందఱుకూర్చుండిరి. అప్పుడుసభవారికి దేవిప్రసన్నగారు నీలమణి లాటుగెలిచెననియు గొప్పయాస్తిదక్కినదనియు రాజకుమారసంరక్షణసంఘమువారియాధీనములో నీబాలుఁడుంచఁబడుటకు దొరవారి యాజ్ఞయైనదనియు చెప్పెను. కరతాళధ్వనులునిగిడినవి. జయగోపాలుఁడు లోనికేగి తిరిగివచ్చి "మహాజనులారా! అందరకుసంతోషకరమగుకార్యము జరిగినదిగనుక, ఈవేడుక చూడవచ్చినవారందఱు నేఁడీభవనమందున భుజింపఁగోరుచున్నా" నని చెప్పగా కరతాళధ్వనులతో సభచాలించిరి. ఒక గంటవఱకుఁ దత్సభాస్థలిలో మాటలధ్వనులుపుట్టి దేవిప్రసన్నబాబును, మఱియిద్దఱు ముగ్గురునుతప్పఁ దక్కినవారెల్లసభవిడిచిరి, సభాభవనము నలంకరించినతీరును, నీలమణిముఖమునఁగలిగినకళను, ముచ్చటించుకొందఱును, నదీతీరమునకుఁ గొందఱును, పురవీధులలోనికిఁ గొందఱును మేడకెదురుగానున్న బయలుపైనిలిపిన ఏనుఁగు, గుఱ్ఱములు, బండ్లునుచూచుచు కొందఱును ఇట్లుకన్నులపండువుగా నుండెను. వర్ణనివక్షతతో

నొంటి గంట కందఱి భోజనములైనవి. ఇంతలో శశికళ చేయించిన యీ యేర్పాటునకు సంతసింపని వాఁడొక్కఁడైన నందు లేఁడు. మూఁడుగంటలవఱకును ఏవిధమైన సందడియు లేదు. అపుడు కాళీప్రసన్న బాబుగారి యాస్తినిగూర్చి దేవీప్రసన్న బాబుగారు విచారణచేయ నారంభించిరి. ఇందు శశికళ సాక్ష్యము ముఖ్యమైన దగుటచే నామెనురప్పించి తెరవేసి యావెనుక నిలిపిరి.

జయగోపాలుఁడు తనకేమి మోసము వచ్చునోయని భయమొందుచుండెను. వచ్చినవారిలో ముఖ్యులు సభలోఁ గూర్చుండిరి. నీలమణి కలెక్టరు వారిచెంత నున్న తాసనముపైఁ గూర్చుండఁబెట్టఁబడెను. భోజనములయినపిదప నీవిచారణజరుగుటకు ముందుగల కాలములో జయగోపాలుని సోదరుఁడు దొరతనమువారిపన్ను చెల్లింపక గొన్నిభూములుతానుకొనుటచే నిపుడాభూములను తిరిగి నీలమణిపేర దస్తావేజునువ్రాసి శశికళకు జయగోపాలుం డుండగా నిచ్చెను. శశికళయు సంతసించి యాతఁడు వ్యయముచేసిన సొమ్మిచ్చివేయుటకు నిశ్చయించుకొని యెంతవ్యయపెట్టఁబడెనోయని యడుగునపుడు తనచేతినొక రూపాయియైనను వ్యయపడ లేదనియు, పన్నులుచెల్లించు సమయము ప్రమాదవశమున మించుటచే ఏలముపాడునపుడన్నగారి ప్రోత్సాహముచేఁ దనపేరఁ బాడితి ననియు నీలమణికిఁదిరిగి యిచ్చుటలోఁదనకేమియు రావలసినది లేదనియు, మఱిది చెప్పఁగా శశికళసంతసించెను. పిదపమూఁడుగంటలవేళ శశికళా భర్త చేసిన వ్యవహారమునుగూర్చి కలెక్టరువారు విచారణసేయఁదొడంగెనపుడు వ్యవహారమెట్లు ముగియునోయని పెక్కుమంది వచ్చియుండిరి తాను కపటముగాఁ బ్రవర్తించుటచే శశికళ సాక్ష్యమిచ్చుటలోఁ దనకేమి ముప్పుతెచ్చి పెట్టునోయని జయగోపాలుఁడొంటిప్రాణముతో నుత్సాహముచెడి కూర్చుండెను. సభయంతయు నిశ్శబ్దముగానున్నపుడీక్రిందిరీతిన విచారణ జరిగెను.

కలె:—అత్తమ్మా! నీలమణి తల్లిదండ్రులు గతించియుండినప్పటి నుండి యు, బాలుడెవ్వరి వశములో నుండెను.

శశి:—మాయుభయుల వశములో నుండెను.

కలె:—మీ భర్తగారికి బాలునియం దిష్టమేనా?

శశి:—ఇష్టమే.

కలె:—లోకులాకీర్తినిఁ జెప్పుకొనుచుండుట లేదు?

శశి:—వారభిప్రాయపడిరి కాని యందు సత్యమున్నట్లుతోఁచదు.

కలె:—జయగోపాలుఁడుగారు నీలమణి నెన్నఁడు దరికిరానీయక యనిష్టముగాఁజూచుచుండిరట కాదా?

శశి.—కలెక్టరుగారూ! తల్లిదండ్రులు లేని పిల్లవాఁడు గనుక నట్టి వారిని గారాబముతోను కనికరముతోను, బంధువులు చూచుట లోక స్వభావము. కాని మాతండ్రిగారయిన కాళీప్రసన్న బాబుగారు సంపాదించిన కీర్తి జగద్విదితము. ఆయనకు మాయందు భయభక్తులు లేక యెక్కుడు గారాబముతోఁ బెరిగిన కాలక్రమమున నల్లరిపిల్లవాఁ డగునేమోయనియు, వారియొద్ద నలవాటుపడినయెడల రాచకార్య వ్యవహారముల కాయనపొరుగూరికేగుట తప్పనిదగుటచే, నాయనకడ చనవు కలిగినయెడల తల్లిదండ్రులులేని బాలుఁడు బెంగటిల్లునేమోయనియు, యోచించి యాయనదగ్గరనంతగాఁజేయక యాయనయెడ బాలునకించుక భయముకలుగునట్లు సంచరించిరే కాని, నీలమణిపై నిష్టములేకపోలేదు.

కలె:—వింతగానున్నది, కాళీప్రసన్న బాబుగారి యాస్తి జయగోపాలునిపేర నుండుటకేమి కారణము.

శశి:—నాతండ్రిగారికిఁ జిరకాలమువఱకు నేనొక్కతెనే పుత్రికను. వేఱుసంతానములేక నామీఁదిననురాగమున నన్నత్తవారింటికనుపక నాభర్తగారిని నిల్లటపుట్లునిగా గ్రహించి వారియాస్తి యంత

యు నాకీయుబోడంగిరి. నాభర్తగారు చిరకాలమునుండి యిచ్చట నేయున్నారు. మరణమెప్పుడుసంభవించునో తెలిసికొనుట దుస్తరము కావున వారయినయే నాప్రియ భర్తగారి పేర తమయాస్తివ్రాయించిరేమో తెలియదు.

కలె:—అట్లయిన మీపేర వేయింపక అల్లుని పేర వ్రాయింపఁ గారణమేమి?

శశి:—గొప్పయాస్తి యగుటచే రాచకార్య వ్యవహారములలోఁ దఱచు నా పేరనువ్యవహారము జరుగుటనాకంత యిష్టములేదు గనుకను నాప్రియభర్తగారును నేనును భేద బుద్ధి గలవారము కాముగనుకను, నీలమణి జనియింపక యున్నచో నాపిల్లలకే యెట్లయినఁజెందును గనుకను, నా భర్తగారి పేర వ్రాయించి యుందును.

కలె:—నీలమణి పుట్టెనుగదా? ఆయాస్తి యిపుడేమి కావలయును?

శశి:—మాతండ్రిగారు మరణశాసనము వ్రాసియున్నారు. నాకునొకవంతును, నాతమ్మునకు రెండువంతులును ఆస్తి యిచ్చియున్నారు.

కలె:—అట్లయిన నీతమ్మునియాస్తి యేలవిడదీయలేదు?

శశి:—మానీలమణి దైవానుగ్రహమువలనఁ బెద్దవాఁడయిన పిదప మేలుకీళ్లను బరిశీలించి పంచియిచ్చుట న్యాయమని యింకను విడదీయక యాస్తినికలిపియే యుంచినారు.

కలె:—ఇప్పుడు నీలమణియాస్తిని దొరతనమువారి పరముగానుంచి జాగ్రత్తచేయుటకు దొరతనమువారియాజ్ఞ మీకభ్యంతర మేమియైన నుండునా?

శశి:—ఏమియు నభ్యంతరములేదు.

కలె:—ఈయాస్తిలోకొంత దొరతనమువారిపన్నులు చెల్లింపక వేలము వేయబడినదట కాదా?

శశి:—ప్రమాదవశమున బన్ను చెల్లించు దినము గతించుటచే నట్టిస్థితి సంభవించినను, తిరిగియాయాస్తిమాకేవచ్చినది. ఇప్పుడు దానియభ్యం

తరమేమియు లేదు.

కలె:—ప్రస్తుతము వచ్చుచున్న ఫలమునుఁ బట్టి భూములువిడదీసి మీవా లు మీకువిడిచి తక్కిన రెండుపాళ్లను దొరతనమువారి పరము చే యఁబడును.

శశి:—చిత్తము.

కలె:—ఏమండి జయగోపాలబాబుగారు? మీపేర వ్రాయఁబడిన యా స్తితిరిగి నీలమణి పేర మీ మామగారు వ్రాసిన మరణశాసన మనుస రించి యిచ్చుట కభ్యంతర ముండునా?

జయ:— ఏమియును లేదు.

కలె:— ఆమరణశాసనమేది?

జయ:— (తెచ్చియిచ్చును)

కలె:—ఇది యాయన మరణానంతరము రిజష్టరీయైనదా? ఇన్ని సాక్షివ్రా ళ్లున్నవే. (చూచి) సరే. ఆస్తిజాబితా యిందులోనున్నది. ఇప్పుడీ ఆ స్తియంతయు నున్నదా?

జయ:— చిత్తము.

కలె:—ఇప్పటికి (అని లెక్కచూచి) నింతయెక్కువ కావలయును ఉన్నదా.

జయ:—ఉన్నది.

కలె:—నీలమణి ఆస్తివిడదీయుటకు దొరవారియాజ్ఞననుసరించి తగినవా రిని నియమింతుము. అమ్మగారూ! మీనీలమణికి సంరక్షకుఁడేర్పడవల యును. మీయభిప్రాయానుసారముగా నేరినినియమింపఁగోరెదరు?

శశి:—నాభర్తగారినే సంరక్షకునిగా నియమింపుడు.

కలె:—సరే, బాలుఁడీగ్రామములోనుండుటకువీలు లేదు. మీరుకూడపట్ట ణములోనికివచ్చి మీసోదరుని భవనమందుండుటకభ్యంతరముండునా?

జయ:—నన్ను సంరక్షకునిగా నేర్పఱుపఁదలంచినయెడల మేమందరము పట్టణముననే యుందుము.

కలె:— జయగోపాలబాబుగారు, ఈకాగితముమీఁద నాకుచేవ్రాలు చే
యవలయును.

జయ:—చేయించి తీసుకొనివచ్చెను.

మఱునాఁడు పట్టణమున కేగనిశ్చయించిరి. ఇంతలో,

శశి:—అన్నయ్యగారూ! మాతల్లియైన విభావతి మీకెటువంటి చుట్టమో
మీకు జ్ఞాపకమున్నదా?

కలె:—సోదరీ! నీచిన్నతనమందు నేనుచూచితిని. నాకుజ్ఞాపకమున్నది.
వ్యవహారము విచారణ జరుగుటకుఁ బూర్వమే మనబంధుత్వము తె
లుపుటకంటె నిపుడు తెలుపుట యుక్తమని యింతవఱకుఁ దెలుపక
నిలిపితిని. నీకును నీభర్తకును నీలమణినిఁగూర్చి వైమనస్యము కలిగి
యుండెననివిని నీభర్తనుగూర్చి విచారణసేయుటలో నీతని మోస
ము బయలుపడునని జనులవలన వింటిని. అట్టిది యిందేదియుఁ గా
న్పింపదు.

కలెక్టరుగారిట్లుపలికి బసకువిజయముసేయునపుడు శశికళ "సోద
రా! మీరును మీపరివారము రాత్రికూడ నిచ్చటనే యుండ వలయున
ని నాప్రార్థనము" నియె. కలెక్టరువారు సమ్మతించిరి. భర్తపై నేర మగు ప
ర్చక చమత్కారముగా దాటించిన శశికళా శీలత్వమందఱి నాశ్చర్యసా
గరమునముంచివైచెను. ఇంకసాయంత్రము భోజనములైనపిదప నిద్రిం
పఁబోయినపుడు శశికళా జయగోపాలుర కీక్రింది ప్రసంగము జరిగెను.

జయ:—నీశీలత్వమునకును, నీస్వభావమునకును, నీశాంతమునకును, నే
నెంతో యాశ్చర్యపడితిని.

శశి:—నాథా! ఇందాశ్చర్య మేమిగలదు.

జయ:—బుద్ధిలేక నేను నీపయినసూయత చూపినందుకు నేనుమిక్కిలి ప
శ్చాత్తాపపడుచుంటిని (అని కనులనీరు పెట్టుకొనెను)

శశి:— (కౌగలించి) ప్రాణేశ్వరా! మీరిట్లుసేయఁదగదు. మీపవిచారిం

పంబని లేదు. మా సోదరుని ప్రేమించితిని, నాకు సర్వ బంధువులును మీతరువాత నే. మీకే చిక్కు తటస్థమయినను నాదే గదా. కలెక్టరు వారికడ నేను పలికినమాటలలో దోషములున్న క్షమింపుడు.

జయ:—ఏమియు తప్పుగాఁ జెప్పక ముప్పు తప్పక ఘటిల్లునని కుందుచున్న నాకెంతో మేలు చేసితివి. నీనడత నాకే సిగ్గుఘటిల్లఁ జేయుచున్నది. పాపాత్ముఁడను ఇంతటి యోగ్యురాలను నిన్నుఁ జంప యత్నించితినిఁ అప్పుడైనను నాకు వెగటుగా మాటలాడలేదు. నీశాంతము నాకెంతో వింతగా నున్నది.

శశి:—నేను మీయర్ధాంగినై యుండఁగా మీ చేతిలో నాకు మరణమేల వచ్చును. వచ్చినను హరిశ్చంద్రుఁడు చంద్రమతిని [illegible] ప్పుబడవలెనైనట్లు కాదా.

జయ:—నీవింతటి సౌజన్యవతివని కలలోనైన నెంచలేదు. నా[illegible]టి నీ వెకొంటివా?

శశి:— మీయాజ్ఞ లేక చేసిన నాతప్పిదము మన్నింప వేఁడెదను. మీతో మోదించి చేయుటకు నాకు వ్యవధి లేక పోయినది.

జయ:—నిర్భాగ్యుఁడను నాపైనేటి నేలకొంటివి?

శశి:— మీ[illegible], అంతఃపురములో మాతమ్ము[illegible] వానికి [illegible].

జయగోపాలుఁడును శశికళయు [illegible]ముగా నుండిరి. మఱునాఁడు తెల్లవారగానే కలెక్టరుగారు [illegible] చేసిరి. నిల [illegible] యొకచో [illegible] బెట్టఁబడెను. [illegible] కలెక్టరు [illegible]. జయగోపాలుఁడొక [illegible] పిల్లలతోఁ [illegible]. శశికళయు ఆపిల్లలును స్త్రీలు కూర్చుండ [illegible]. నా[illegible] బండ్ల[illegible] బడెను. [illegible]

...బ్రాహ్మచే స్థాపింపఁబడిన భవనము... దిగిరి. అచోట కలెక్టరువారు వచ్చి ...యుండిరి. దేవీప్రసన్న బాబు వ్యవహారమంతయు నివేదించెను. దొరవారు సంతసించి శశికళను సంరక్షకురాలినిగాను జయగోపాల బాబును ఈ విషయమునకు కార్యస్థానములో ముఖ్యాధికారినిగాను నియమించి, నీలమణికిచ్చిన వేఱొక్క సౌధములోఁ గార్యస్థానముంచ నియమించిరి. శ్రీరామ పురములోని గృహములో నొకయుద్యోగియుని నిలిపిరి. కాళీప్రసన్న బాబుగారి మరణశాసనము ప్రకారము జరుపుటకు నొక సంఘమేర్పఱచి దానికధ్యక్షునిగా దేవీప్రసన్న బాబును నియమించెను. నీలమణి నాఁటఁబెద్దవాడై యుక్తముగా విద్యనేర్ప నారంభించెను. శశికళ సోదరునిఁ గాపాడిన విధమును నీలమణి కష్టములు బట్టినరీతియు, జయగోపాలు డెంత యనూయగ్రస్తుడైనను తుదకుఁ బశ్చాత్తాపముకలిగి సన్మార్గవర్తనుడయిన రీతియును, ఇన్నిటికి నాధారముగా శశికళా సుగుణసంపద, శాంతము, శీలము, ఋజుమార్గ వర్తనసత్కార్యాభినివేశము, సమయానుకూలజ్ఞానము మొదలగుగుణములను జనులెల్లరు వేయివిధంబులఁ గొనియాడిరి.

న్యాయపక్షము నెప్పుడు భగవంతుడు నిలుచును. కావున మొదట నెన్నిచిక్కులు కలిగినను పట్టుదల గలిగి న్యాయమార్గము దప్పకుండిన మొదల తుదకు న్యాయముకే జయము.

10999